Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
సంపుటి: 4 సంచిక: 119
పేజీలు - 8 వెల- రూ 5:00
తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు



## ముందుంది మొసళ్ల పండగ అంటే ఇదేనేమో



3లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## వీహెచ్‌కు షోకాజ్ నోటీసులు..!



హైదరాబాద్,అక్టోబర్24 : ఆశలకు మాత్రం అడ్డూ అదుపు ఉండదు.. కౌన్ బనేగా కరోడ్‌పతి.. అనేలా.. మై బనేగా సీఎం అంటూ అందరూ ముందే ఉంటారు. ఆశలు, అభిప్రాయాల విషయంలో మాత్రం చాలామంది నేతలు పేర్కొనేది ఏంటంటే..? కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఫ్రీడం ఇదేనంటూ ఉదహరణగా పేర్కొంటుంటారు. అయితే, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద చిక్కొచ్చిపడింది.. ఇప్పటివరకు ఓ లెక్క ఇప్పటి నుంచి మరోలెక్క అనుకుంటున్న పార్టీ అధిష్టానానికి.. రాష్ట్ర నేతల మధ్య సమన్వయం లేకపోవడం, అంతర్గత కుమ్ములాటలు పెద్ద తలనొప్పిగా మారాయి. ఈ క్రమంలో వీహెచ్ కామెంట్స్ పార్టీలో మరింత కాకరేపాయి. దీంతో పార్టీ అధిష్టానం సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఉత్తమ్‌పై తీవ్ర విమర్శలు చేసిన వీహెచ్ కు.. షోకాజ్ నోటీస్ ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు.. అంబర్‌పేట్ టికెట్ విషయంలో కాంగ్రెస్ ఎంపీ, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేయడం దుమారం రేపింది. టికెట్లు రాకుండా అడ్డుకుంటున్నారని.. అసలు రేవంత్ మీద కామెంట్లు చేయించిందే.. ఉత్తమ్ అంటూ ఆరోపించారు. అంతేకాకుండా.. తననూ, జగ్గారెడ్డిని పార్టీ నుంచి బయటకు పంపించడానికి కుట్ర చేశారని.. బ్లాక్ మెయిల్ చేసి పదవులు తెచ్చుకున్నారంటూ ఫైర్ అయ్యారు. అయితే, ఎలాగైనా గెలవాలని ప్రయత్నిస్తున్న

# కారుకే గెలుపు అవకాశాలు

- ప్రజల్లో కెసిఆర్ పథకాలకే మొగ్గు
- అన్ని కులల్లో కూడా సిఎంకు మద్దతు
- మళ్లీ బిఆర్ఎస్‌కే పట్టం కట్టాలనే భావన
- మిషన్ చాణక్య సర్వేలో వెల్లడి



హైదరాబాద్-ప్రజామంటలు : అబద్ధపు ప్రచారాలు, అంచనాలను తలకిందులు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో హై స్పీడ్‌తో దూసుకుపోతున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో చెక్కుచెదరని ప్రజా మద్దతు, ప్రజాభిమానాన్ని నిలుపుకొంటున్నది. ఇదే విషయం ప్రముఖ సర్వే సంస్థ 'మిషన్ చాణక్య' అధ్యయనంలో వెల్లడయ్యింది. రాష్ట్రంలోని యువత, ఉద్యోగార్థులు బీఆర్ఎస్ పాలనపై సంతృప్తిని వ్యక్తంచేస్తున్నారని, బీసీలు, ముదిరాజ్‌లు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే కొలువుదీరాలని కోరుకుంటున్నట్టు తేలింది. కొత్త ఓటర్ల నుంచి మొదలుకొంటే పండు ముసలివరకూ అంతా బీఆర్ఎస్‌వైపే మొగ్గుచూపిస్తున్నట్టు ఆ సంస్థ పేర్కొన్నది. రాష్ట్రంలో మరోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదేనని తేల్చి చెప్పింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పక్కాగా 76 సీట్లు వస్తాయని వెల్లడించింది. ఇక కాంగ్రెస్ 20 -25కే పరిమితం కానుండగా, సోషల్ మీడియా పులి బీజేపీకి 9 సీట్లు మాత్రమే వస్తాయని సర్వేలో తేలింది. ఎంఐఎం పార్టీ తన 7 అసెంబ్లీ సెగ్మెంట్లను నిలుపుకోనున్నది. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల రాష్ట్రంలోని 85శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఇక సామాజికవర్గాల వారీగా తీసుకొంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ అనే తేడా లేకుండా బీఆర్ఎస్ పార్టీకి అందరి అండ పుష్కలంగా లభిస్తున్నది. అన్నింటికంటే అధికంగా మైనార్టీల్లో 48.31 శాతం మద్దతును బీఆర్ఎస్ సాధించగలిగింది. బీసీ నినాదంతో కొన్ని పార్టీలు లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నా, వారిని బీసీలు నమ్మడం లేదు, విశ్వసించడం మిగతా 3లో..

## నాకు సీఎం కావాలని కోరిక ఉంది

- కచ్చితంగా సీఎం అవుతా
- కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



హైదరాబాద్,అక్టోబర్24 : సంగారెడ్డిలో సోమవారం దసరా ఉత్సవాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాకు సీఎం కావాలని కోరిక ఉంది. మీరు ఇలాగే ఆశీర్వదిస్తే ఇంకో పదేళ్లకు నేను తెలంగాణకి సీఎం అయ్యి తీరుతానని జగ్గారెడ్డి అన్నారు. విజయదశమి నాడు నా మనసులో మాట చెబుతున్నానన్నారు. సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి.. జగ్గారెడ్డి అంటే సంగారెడ్డి అని.. దీన్ని ఎవరైనా కాదనగలరా అని ఆయన ప్రశ్నించారు. ఈ కాలం ఎప్పుడైనా నిర్ణయించినా.. నేను మాత్రం కచ్చితంగా సీఎం అవుతానని కీలక వ్యాఖ్యలు చేశారు జగ్గారెడ్డి. ఎన్నికల కోడ్ నేపథ్యంలో తన నోరు, చేతులు కట్టేశారని లేకపోతే మరిన్ని విషయాలను చెప్పే వాడినని జగ్గారెడ్డి అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తినని చెప్పారు. నియోజకవర్గంలో తాను అందుబాటులో లేక పోయినా.. తన భార్యతో పాటు అనుచరులు ఉంటారన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెంటనే అక్కడికి వెళ్లిపోతానని చెప్పారు. ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ తనపై ఉండాలని జగ్గారెడ్డి కోరారు.

## మేడిగడ్డ బ్యారేజ్ కుంగడంలో కుట్రకోణం

- ఎన్నికల ముందు అభాసుపాలు చేసే యత్నాలు
- ఇంజనీర్ ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు
- మేడిగడ్డ సేఫ్టీపై కేంద్రబృందం పరిశీలన



మహదేవ్‌పూర్,అక్టోబర్24 : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కుంగడంపై కేసు నమోదయ్యింది. మరోవైపు మంగళవారం కేంద్రబృందం ఇక్కడ పర్యటించి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించింది. మహదేవ్ పూర్ పోలీసులు ఈ కేసు రిజిస్టర్ చేశారు. ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పిల్లర్ కింద భారీ శబ్దం రావడంతో కుట్రకోణం ఉందన్న అనుమానంతో అధికారులు ఈ ఫిర్యాదు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు పిల్లర్లు కుం గటంపై కుట్ర ఉందన్న కోణంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ అనుమానంతోనే మిగతా 3లో..

## కుర్చీ కోసం పార్టీలు మారే రకం రేవంత్

- కుర్చీ కోసం పార్టీలు మారే రకం రేవంత్
- ఆనాడు కరెంట్ లేదన్నాడు..సోనియా బలిదేవతన్నాడు
- మేం ఎవరికీ బీ టీమ్ కాదు..మాది ప్రజల టీమ్
- నారాయణఖేడ్ కెసిఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ రావు



సంగారెడ్డి,అక్టోబర్24 : కుర్చీల కోసం పార్టీలు మారే వ్యక్తి రేవంత్ రెడ్డి అని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. జిల్లాలోని నారాయణఖేడ్ నియోజికవర్గంలో ఈ నెల 30న సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ నేపథ్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. గతంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. వాళ్ల నాన్న చనిపోతే అంత్యక్రియలు చేశాక స్నానం చేయడానికి కరెంట్ లేదని అసెంబ్లీలో చెప్పారు. ఆనాడు సోనియా గాంధీని బలి దేవత అన్నాడు. ఇటలీ బొమ్మ అన్నాడు. నోటికి ఏదోస్తే అదే తిట్టిండు. ఇప్పుడు సోనియాగాంధీ దేవత అంటు న్నాడు. ఏ ఎండకి ఆ గొడుగు పట్టే రకం రేవంత్ రెడ్డి నోటికి మొక్కాలన్నారు. రాహుల్ గాంధీ వచ్చి నేను బీజేపీతో పోరాడుతా బీజేపీపై పోరాడే డీఎన్ఏ నాది అన్నారు. మరి రేవంత్ రెడ్డి డీఎన్ఏ ఏదో రాహుల్ తెలుసుకోవాలని హితవు పలికారు. మిగతా 3లో..

## కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

- కాంగ్రెస్,బిజెపిలను నమ్మే స్థితిలో లేని ప్రజలు
- ప్రజలే ముందుండి బిఆర్ఎస్‌ను గెలిపించే లక్ష్యం
- ఎన్నికల ప్రచారంలో మంత్రి వేముల



వివరాలు 4లో..

## ప్రచారంలో అగ్రభాగాన ఆ ముగ్గురు

- జోరుగా ప్రచారం
- విపక్షాల విమర్శలకు పదునైన ప్రతివిమర్శలు
- ప్రచారంలో దూసుకుపోతున్న కెటిఆర్, హరీష్, కవితలు



వివరాలు 4లో..

## చంద్రయాన్-3 సక్సెస్‌తో ఇస్రోలో కొత్త ఉత్సాహం

- గగన్‌యాన్‌లో ప్రపంచ దేశాలతో పోటీ
- 2025 నాటికి పూర్తి స్థాయిలో ఆస్ట్రోనాట్‌ని స్పేస్‌లోకి పంపే లక్ష్యం

వివరాలు 4లో..

## ప్రజానాడి



## ప్రచారంలో ఇక కాంగ్రెస్ దూకుడు

- 26 నుంచి గ్రామాల్లో నేతల ప్రచారం
- మరోమారు ప్రచారంలోకి రానున్న రాహుల్, ప్రియాంక



హైదరాబాద్,అక్టోబర్24 : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో వేగం పెంచాలని నిర్ణయించు కుంది. 26వ తేదీన అభ్యర్థుల రెండో జాబితాను ప్రకటించిన తర్వాత పూర్తి స్థాయిలో ప్రచార బరిలోకి దిగనున్నారు. ఇప్పటికే రాహుల్, ప్రియాంక గాంధీలు బస్సు యాత్ర నిర్వహించారు. కార్నర్ మీటింగ్‌లు , బహిరంగసభలు విజయవంతం కావడంతో మరిన్ని సభలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నెల 31న కొల్లాపూర్‌లో 'పాలమూరి ప్రజాభేరి' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు ప్రియాంక గాంధీ హాజరుకానున్నారు. నవంబర్ మొదటి వారంలో రాహుల్ గాంధీ మరోమారు రాష్ట్రంలో పర్యటించనున్నారు. రాహుల్, ప్రియాంక రెండో విడత బస్సులో యాత్రలో పాల్గొననున్నారు. ఈ నెల 26 నుంచి రాష్ట్ర మిగతా 3లో..

## ప్రతి ఒక్కరూ 10 ప్రతిజ్ఞలు చేయాలి

### ఒక్క పేద కుటుంబాన్నైనా ఆదుకోవాలి

### ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు



న్యూఢిల్లీ,అక్టోబర్24 : దేశంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క పేద కుటుంబ సామాజిక ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంలో సహాయపడాలని కోరారు ప్రధాని నరేంద్ర మోదీ.దిల్లీలో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్న మోదీ.. రావణ దహనం చేశారు. దేశంలోని ప్రతి ఒక్కరూ పది ప్రతిజ్ఞలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. కనీసం ఒక్క పేద కుటుంబ సామాజిక ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంలో సహాయపడాలని కోరారు. దిల్లీ ద్వారకాలోని డీడీఏ మైదానంలో మంగళవారం సాయంత్రం జరిగిన దసరా వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన తర్వాత ఆయన రావణ దహనం చేశారు. "దేశ ప్రజలందరికీ నవరాత్రి, విజయదశమి శుభాకాంక్షలు. చెడుపై మంచి సాధించిన విజయానికి ఈ పండుగ ప్రతీక. చంద్రుడిపై కాలుమోపిన రెండు నెలల తర్వాత ఈ పండుగ జరుపుకోవడం చాలా సంతోషం. రావణ దహనం అనేది కేవలం రావణుడి దిష్టిబొమ్మ దహనం చేయడమే కాదు. కులతత్వం, ప్రాంతీయత పేరుతో దేశాన్ని విభజించేందుకు యత్నిస్తున్న శక్తులకు సంబంధించినది కూడా. విజయదశమి సందర్భంగా ఆయుధ పూజ చేయడం కొన్ని తరాలుగా ఆనవాయితీగా వస్తోంది. భారత్?లో ఆయుధ పూజ కేవలం తమ సంక్షేమం కోసమే కాకుండా ప్రపంచ సంక్షేమం కోసం చేస్తారని అన్నారు. అంతకుముందు డీడీఏ మైదానానికి చేరుకున్న ప్రధాని మోదీకి కార్యక్రమ నిర్వాహకులు రామ్? దర్బార్? విగ్రహంతో ఘనస్వాగతం పలికారు. రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు పాత్రలు పోషించి వేదికపై రామ్?లీలా ప్రదర్శన ఇచ్చిన కళాకారులకు మోదీ హారతులిచ్చారు. మరోవైపు, దిల్లీలోని ఎర్రకోటలో ధార్మిక లీలా కమిటీ ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి ప్రసంగించారు. "నేడు మనం అవినీతి నుంచి ఉగ్రవాదం వరకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాం. ఆ సవాళ్లను అధిగమించడానికి శ్రీరాముడి సిద్ధాంతాలు మనకు ఉపయోగపడతాయి.

## దుర్గామాత ఆశీస్సులు అందరికీ ఉండాలి



హైదరాబాద్,అక్టోబర్24 : రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని కోరుకుంటున్నట్టు ఆమె తన ట్వీట్‌లో పేర్కొన్నారు. స్త్రీ శక్తి విజయానికి సూచిక విజయ దశమి. మహిళా జయానికి ప్రతిబింబం అని చెప్పారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నం దసరా అని అన్నారు. జమ్మి ఆకులను బంగారంగా భావించి అలయ్ బలయ్ తీసుకోవడం, పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక. తెలంగాణకు నిత్య విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు అందరిపై ఉండాలనీ, సుఖ సంతోషాలను ప్రసాదించాలని దుర్గామాతను ప్రార్థిస్తున్నాను అని కవిత పేర్కొన్నారు.

## రాష్ట్రంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్,అక్టోబర్24 : రాష్ట్రంలో గజగజ మొదలైంది. చలి వణికిస్తోంది. నాలుగైదు రోజుల క్రితం వరకు పగలు, రాత్రి సమయాల్లో ప్రజలు ఉక్క పోతతో అల్లాడిపోయారు. నైరుతి రుతు పవనాలు తిరుగుముఖం పట్టడంతో తెలంగాణ వైపు శీతల గాలులు వీస్తున్నాయి. దీంతో చాలా జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా దిగువకు చేరుకున్నాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున పొగమంచు కమ్మేస్తోంది. హనుమకొండలో సాధారణం కన్నా 2.7 డిగ్రీలు తగ్గి, కనిష్ఠ ఉష్ణోగ్రత 19.5 డిగ్రీలు నమోదైంది. ఆదిలాబాద్‌లో 1.8 డిగ్రీలు తగ్గి 17.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. రామగుండం, మెదక్, హనుమకొండలో పగటి ఉష్ణోగ్రతలు తగ్గాయి. ఖమ్మంలో మాత్రం సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా, గరిష్ఠ ఉష్ణోగ్రత 35.2 డిగ్రీలు నమోదైంది. హైదరాబాద్, భద్రాచలం, ఆదిలాబాద్‌లోనూ సాధారణం కన్నా కొంచెం ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

## 5.4 కిలోల బంగారం పట్టివేత



జనగామ,అక్టోబర్24 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదు, బంగారు, వెండి ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. తాజాగా జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కొమ్మల టోల్‌ప్లాజా వద్ద నిన్న తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఓ కారులో తరలిస్తున్న 5.4 కిలోల బంగారాన్ని పోలీసులు సీజ్ చేశారు. పట్టుబడ్డ బంగారం విలువ రూ. 3.09 కోట్లు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. సరైన పత్రాలు చూపించనందునే బంగారాన్ని సీజ్ చేశామని పోలీసులు తెలిపారు.

## ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్ శమీపూజలు
## వాహన, ఆయుధ పూజల్లో పాల్గొన్న సిఎం



హైదరాబాద్,అక్టోబర్24 : విజయ దశమి వేడుకలు ప్రగతి భవన్‌లో ఘనంగా జరిగాయి. దసరా పండుగను పురస్కరించుకుని తొలుత ప్రగతి భవన్‌లోని నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సమేతంగా వేదపండితుల మంత్రోచ్ఛరణాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం సతీమణి శోభమ్మ, కుమారుడు మంత్రి కేటీఆర్, కోడలు శైలిమ, మనుమడు హిమాన్షు పాల్గొన్నారు. అనంతరం శమీపూజ నిర్వహించారు. ఇందులో భాగంగా సాంప్రదాయ పద్ధతిలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు, విజయాలు సిద్ధించాలని ఆశీర్వచనం ఇచ్చారు. శుభసూచకంగా భావించే పాలపిట్టను సీఎం దర్శనం చేసుకున్నారు. సాంప్రదాయం ప్రకారం దసరా నాడు ప్రత్యేకంగా నిర్వహించే వాహన పూజలో మనుమడు హిమాన్షును తోడ్కొని సీఎం పాల్గొన్నారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో వేదపండితులు నిర్వహించిన ఆయుధ పూజలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పూజాకార్యక్రమాలు ముగిసిన అనంతరం ప్రగతి భవన్ అధికారులు, సిబ్బంది కేసీఆర్ నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అందరకీ సీఎం కేసీఆర్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని అమ్మవారిని సీఎం ప్రార్థించారు.

## ప్రజలకు దసరా శుభాకాంక్షలు : మంత్రి కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్24 : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. విజయదశమి స్ఫూర్తితో మీరు చేసే మంచి పనులన్నింటిలో విజయం కలగాలని ఆశిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. మీకు, మీ కుటుంబ సభ్యులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నానని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## పదేళ్లలో నేనే సిఎం : జగ్గారెడ్డి
### విజయదశమి వేడుకల్లో ఆసక్తికర వ్యాఖ్యలు



సంగారెడ్డి,అక్టోబర్24 : కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. విజయదశమి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డిలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వచ్చే పదేళ్లలో తాను తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతానని చెప్పారు. విజయదశమి సందర్భంగా తన మనసులో మాట చెబుతున్నట్టు జగ్గారెడ్డి వెల్లడించారు. ఇప్పుడీ వ్యాఖ్య రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి అని.. జగ్గారెడ్డి అంటే సంగారెడ్డి అని దీనిని ఎవరూ కాదనలేరని అన్నారు. ఇంకా చాలా విషయాలను పంచుకునే వాడినని.. కానీ ఎన్నికల కోడ్ నేపథ్యం తన నోరు, చేతులు కట్టేశారని జగ్గారెడ్డి అన్నారు. తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని తెలిపారు. నియోజకవర్గంలో తాను అందుబాటులో ఉన్నా లేకున్నా తన భార్యతో పాటు అనుచరులు అందుబాటులో ఉంటారన్నారు. తమ పార్టీ కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా వెంటనే అక్కడే ఉంటానన్నారు. తనపై ఎప్పటికీ ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నట్టు జగ్గారెడ్డి తెలిపారు.

# ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి కవితకు ఆహ్వానం



హైదరాబాద్,అక్టోబర్24 : తెలంగాణ స్థితిగతులు మార్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై డెవలప్మెంట్ ఎకనామిక్స్ అనే ఇతివృత్తంలో భాగంగా కీలకోపన్యాసం చేయాల్సిందిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆహ్వానం పలికింది. తెలంగాణ పథకాల ఖ్యాతి ఖండాంతరాలు దాటింది. తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాలకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తెలంగాణను గుర్తించిన లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆక్స్‌ఫర్డ్ యనివర్సిటీ కీలకోపన్యాసం ఇవ్వడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆహ్వానించింది. గత పదేళ్ల పాలనలో సీఎం కేసీఆర్ చేపట్టిన అనేక కార్యక్రమాలు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని ఆకర్షించాయి. ఇటీవల బ్రిడ్జ్ ఇండియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడానికి లండన్‌లో పర్యటించిన సమయంలో యూనివర్సిటీ విద్యార్థులతో కల్వకుంట్ల కవితతో భేటీ అయిన విషయం తెలిసిందే. దాంతో తెలంగాణ అభివృద్ధి మోడల్‌పై ఈ నెల 30వ తేదీన ప్రసంగించాల్సిందిగా కోరుతూ యూనివర్సిటీ ఆహ్వానం పంపింది. ముఖ్యంగా తెలంగాణ వ్యవసాయ రంగం పురోగమించిన తీరు, రైతులకు రైతుబంధు పేరిట సీఎం కేసీఆర్ అందిస్తున్న పెట్టుబడి సాయం, 24 గంటల ఉచిత విద్యుత్తు అంశాలపై కవిత ప్రసంగిస్తారు. అలాగే, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ రీఛార్జ్ అయ్యేలా కుల వృత్తులను ప్రోత్సహించడమే కాకుండా అనేక రూపాల్లో గ్రామీణ ప్రాంతాల ఆర్థిక పరిపుష్టికి సీఎం కేసీఆర్ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించనున్నారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా తాగునీళ్లును సరఫరా చేసిన మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించింది. వైద్య, విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిపై కూడా యూనివర్సిటీలో కల్వకుంట్ల కవిత ప్రసంగించనున్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టి, బహుళార్థ ప్రయోజనాల పథకాల రూపకల్పన పై అంతర్జాతీయ వేదికపై కవిత వివరించనున్నారు. ఒక్కొక్క పథకం అమలు వెనక ఎంత ప్రయోజనం ఉందో చెప్పడమే కాకుండా సీఎం కేసీఆర్ ఆలోచనల ప్రతిరూపమే తెలంగాణ అభివృద్ధి అని అంతర్జాతీయ వేదికపై కవిత చాటి చెప్పనున్నారు.

# కెసిఆర్ పర్యటనలో స్వల్ప మార్పు

- 26న నాగర్ కర్నూల్ సభ రద్దు
- ఆ రోజు అచ్చంపేట,వనపర్తి, మునుగోడ సభల ఏర్పాటు
- నవంబర్ 9న గజ్వేల్, కామారెడ్డిల్లో నామినేషన్ దాఖలు



హైదరాబాద్,అక్టోబర్24 : తెలంగాణ సీఎం కేసీఆర్ నియోజకవర్గాల పర్యటన,ప్రచార షెడ్యూల్ లో స్వల్ప మార్పులు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ 15న శంఖారావం పూరించిన బీఆర్ఎస్ అధినేత నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అయితే అక్టోబర్ 26, 27 తేదీలలో నియోజకవర్గాల్లో కేసీఆర్ పర్యటన షెడ్యూల్‌లో మార్పులు జరిగాయి. వాస్తవానికి అక్టోబర్ 26న అచ్చంపేట, నాగర్‌కర్నూలు, మునుగోడులో కేసీఆర్ పర్యటించాల్సి ఉంది, కానీ ఆరోజు బీఆర్ఎస్ అధినేత అచ్చంపేట, వనపర్తి, మునుగోడు సభలలో పాల్గొననున్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో కేసీఆర్ పర్యటన లేదని పార్టీ స్పష్టం చేసింది. షెడ్యూల్ ప్రకారం కేసీఆర్ అక్టోబర్ 27న పాలేరు, స్టేషన్ ఘన్‌పూర్ లలో పర్యటించాల్సి ఉండగా.. పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేట కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సభలలో పాల్గొని ప్రసంగించనున్నారు. స్టేషన్ ఘన్ పూర్ లో వివాదం సద్దుమణగడంతో అక్కడ బదులుగా మహబూబాబాద్ తో పాటు వర్ధన్నపేటలో బీఆర్ఎస్ సభ ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు పార్టీ నేతలు ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 15న బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ ఫారాలు ఇవ్వడం మొదలుపెట్టిన రోజే హుస్నాబాద్ సభతో సీఎం కేసీఆర్ ఎన్నికల శంఖారావం పూరించారు. సీఎం కేసీఆర్ నియోజక వర్గాల ప్రచార షెడ్యూల్..ఇలావుంది. 26న అచ్చంపేట, నాగర్ కర్నూలు,మునుగోడు,27నపాలేరు,మహబూబాబాద్, వర్ధన్నపేట 29న కోదాడ, తుంగతుర్తి, ఆలేరు, 30 - జుక్కల్, బాన్సువాడ, నారాయణ్‌ఖేడ్, 31 - హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండల సభల్లో పాల్గొంటారు. నవంబర్ 1 - సత్తుపల్లి, ఇల్లెందు,2 - నిర్మల్, బాల్కొండ, ధర్మపురి,3 - భైంసా(ముధోల్), ఆర్మూర్, కోరుట్ల,5 - కొత్తగూడెం, ఖమ్మం,6 - గద్వాల్, మఖ్తల్, నారాయణపేట,వంబర్ 07 - చెన్నూరు, మంథని, పెద్దపల్లి,8 - సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, 9 - గజ్వేల్‌లో మధ్యాహ్నం 1 - 2 గంటల మధ్య నామినేషన్ వేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 2- 3 గంటలకు కామారెడ్డిలో కేసీఆర్ రెండోచోట నామినేషన్ వేస్తారు. సాయంత్రం 4 గంటలకు కామారెడ్డిలో కేసీఆర్ భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. కేసీఆర్ తో పాటు మరోవైపు మంత్రులు కేటీఆర్, హరీష్ రావు పలు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం కోసం ప్రయత్నిస్తున్నారు.

# తెలంగాణ పాల పిట్ట సీఎం కేసీఆర్

- ఉద్యమకారులపై తుపాకి ఎక్కుపెట్టిన వారికి ఓటేస్తారా? హరీశ్‌రావు



సంగారెడ్డి,అక్టోబర్24 : తెలంగాణ పాల పిట్ట సీఎం కేసీఆర్. తెలంగాణలో కేసీఆర్ ఒకవైపు.. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకి ఎక్కుపెట్టిన వ్యక్తులు మరో వైపు ఉన్నారని తెల్చుకోవాల్సింది ప్రజలేనని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యం నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విధానాలపై మంత్రి ఫైర్ అయ్యారు. ఓటుకు నోటు ? నోటుకు సీటు అనే వాళ్లు, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయని వ్యక్తి తెలంగాణను ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. పార్టీ ఆదేశానికి కట్టుబడి సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సారి సంగారెడ్డిలో గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. పార్టీ పట్నం మాణిక్యం, ఆయన అనుచరులను కాపాడుకుంటున్నది. కర్ణాటక రైతులు కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేశామని అక్కడి ప్రభుత్వాన్ని తిడుతున్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు లేవు అని ప్రశ్నించారు. దేశంలో కరెంటు కోతలు ఉంటే మనం నాణ్యమైన కరెంటు ఇస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ధరణి వద్దు అంటున్నది. ధరణి వద్దు అంటే పటేల్ పట్వారీ వ్యవస్థ తెస్తారా? ధరణిలో లోపాలు ఉంటే సరి చేస్తామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ కంప్యూటర్ మా నాన్న తెచ్చాడు అన్నారు. ఇప్పుడు మేం చేసేంది కంప్యూటరీకరణ. రాష్ట్రం కేసీఆర్ చేతిలో ఉంటేనే సుభిక్షంగా ఉంటుందని మంత్రి తెలిపారు.

# ముందుంది మొసళ్ల పండగ అంటే ఇదేనేమో

- సబ్‌స్టేషన్‌లో మొసలిని వదిలిన వైనంపై కెటిఆర్ ట్వీట్
- కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు తప్పవంటూ రైతు సంఘాల ధర్నా



హైదరాబాద్,అక్టోబర్24 : కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో కరెంటు కష్టాలు చూసి చూసి ప్రజలు విసుగెత్తిపోతున్నారని మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. వ్యవసాయానికి చాలీచాలని కరెంటు ఇవ్వడంతో అన్నదాతల్లో ఆగ్రహం కట్టలు తెచ్చుకుంటున్నది. ఈ క్రమంలోనే కరెంటు ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్న కర్నాటక అధికారులపై ఆగ్రహంతో రైతన్నలు ఏకంగా సబ్‌స్టేషన్‌కు మొసలిని పట్టుకొచ్చారు. మాకు కరెంటు ఇస్తారా? మొసలిని సబ్‌స్టేషన్‌లో వదలాలా అంటూ నిలదీశారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో రాష్ట్రమంత్రి కేటీఆర్ కూడా ఈ వీడియోను రీట్వీట్ చేశారు. ముందుంది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో అంటూ సెటైర్ వేశారు. కరెంటు కష్టాలపై మంత్రి కేటీఆర్ చేసిన రీట్వీట్‌పై జనాలు కూడా భారీగా స్పందిస్తున్నారు. ఇదిలావుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కష్టాలు తప్పవని కల్యాణ్ కర్ణాటక రైతు సంఘం అధ్యక్షుడు ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం కర్ణాటక నుంచి గద్వాల జిల్లాకు చేరుకొని జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్‌లో కాంగ్రెస్ ఓటు వేయవద్దని రోడ్డుపై ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కర్ణాటకలో ఐదు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయక కాంగ్రెస్ ప్రభుత్వం చతికిల పడిపోయిందన్నారు. ప్రస్తుతం ఆరు హామీలతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రజలను మోసం చేయడానికి వస్తుందని, వారు చెప్పే ఆరు హామీలు ఆరు నెలలు కూడా అమలులో ఉండవన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రైతులతో పాటు ప్రజలకు గోస తప్పదని హెచ్చరించారు. కర్ణాటకలో పంటలు ఎండిపోతున్నా, రైతులు మరణిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గతంలో ఉన్న ప్రభుత్వం 12 గంటల కరెంటు ఇస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మూడు గంటలు కూడా కరెంటు ఇవ్వక పోవడం వల్ల తమ పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వీహెచ్‌కు షోకాజ్ నోటీసులు..!

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా మంటలు భగ్గుమనడంతో పార్టీలో ఉన్న అంతర్గత విభేధాలు మళ్లీ బయటపడ్డాయి. సీనియర్ల మధ్య మొదలైన ఈ చిచ్చు.. అధిష్టానం వరకు వెళ్లింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలపై కాంగ్రెస్ హైకమాండ్ సీరియస్ అయ్యింది. నేతలకు వార్నింగ్ ఇస్తూ ఏఐసీసీ మంగళవారం కీలక ప్రకటన జారీ చేసింది. కాంగ్రెస్ నేతలు, పార్టీపై విమర్శలు వద్దంటూ ఆదేశించింది. టికెట్ల కేటాయింపుపై సంప్రదింపులు జరుగుతున్నాయని.. పార్టీకి వ్యతిరేకంగా బహిరంగంగా మాట్లాడొద్దంటూ ఆదేశాలిచ్చింది. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తేవాలన్న అధిష్టానం.. పార్టీ నేతలంతా సమన్వయంతో ఉండాలని.. లేకుంటే వేటు తప్పదంటూ ఇన్‌డైరెక్టుగా హెచ్చరించింది. అయితే, అధిష్టానం ఆదేశాలతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు.. సైలెంట్ అవుతారా..? లేదా..? అనేది వేచిచూడాల్సి ఉంది. అయితే, తెలంగాణ ఎన్నికల్లో భాగంగా.. ఇటీవల 55 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ మొదటి జాబితాను ప్రకటించింది. అనంతరం అసంతృప్తులు ఎక్కువయ్యాయి. దీనికోసం సీనియర్ నేత జానారెడ్డి తో సహా నలుగురు నేతలతో కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిలక్ష్యం అసంతృప్తులను బుజ్జగించడమే..

## బిఆర్ఎస్‌లో చేరికలు



నల్లగొండ,అక్టోబర్24 : బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా చిట్యాల మండలం వెలినినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 50 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో టేకుల మల్లారెడ్డి, టేకుల రాజిరెడ్డి, ఏనుగుఅనిల్ రెడ్డి, పైళ్ల రఘువీరా రెడ్డి, సామకురి శంకరయ్య, గోలి యాదయ్య, పైళ్ల వాసుదేవా రెడ్డి, మధుసూధన్ తదితరులు ఉన్నారు. అలాగే నార్కట్‌పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన పెద్దగౌడ్, వంగాల శంకర్ గౌడ్, ఉగ్గపల్లి శ్రీను, ఉగ్గపల్లి లోకేష్ ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.


## ఎన్నికల నిర్వహణపై పోలీస్ కమిషనర్ సమావేశం



హైదరాబాద్,అక్టోబర్24 : కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పోలీసుల సమావేశం జరగనుంది. సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్‌తో సిటీ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య సమావేశమయ్యారు. ఎన్నికల బందోబస్తు, తనిఖీలపై కేంద్ర బలగాల అధికారులతో చర్చ నిర్వహించనున్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ విధులపై అధికారులకు సూచనలు చేయనున్నారు. కేంద్ర బలగాలకు సరైన వసతి ఏర్పాట్లు చేయాలని, వారితో కలిసి పనిచేయాలని ఏసీపీలను సీపీ ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని సీపీ సూచించారు. ఈ సమావేశంలో సీపీ సందీప్ శాం డిల్య, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, డీసీ సంతాన కృష్ణ , సీఏపీఎఫ్‌కు చెందిన 5 అసిస్టెంట్ కమాండెంట్లు, 11 మంది సీఏపీఎఫ్ కంపెనీ సిబ్బంది అధికారులు సమావేశం కానున్నారు.

## డిజిటల్ పేమెంట్ ఈసి ఫోకస్
### అభ్యర్థుల లావాదేవీలపై ఆరా

హైదరాబాద్,అక్టోబర్24 : తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రతీ అంశంపై ప్రత్యేక దృష్టిపెడుతోంది. ప్రధానంగా నగదు బదిలీలపై దృష్టిసారించింది. ఇప్పటికే పోలీసుల తనిఖీల్లో కోట్లాది రూపాయల డబ్బును స్వాధీనం చేసుకున్నారు. తాజాగా డిజిటల్ పేమెంట్స్‌పై ఫోకస్ పెట్టింది. గూగుల్ పే, ఫోన్ పేలో ఓటర్లకు డబ్బులు పంపుతున్న అంశంపై ఈసీ సీరియస్ యాక్షన్‌కు పూనుకుంది. ఇందులో భాగంగానే వ్యక్తిగత ఖాతాలతో పాటు అన్ని రాజకీయ పార్టీల ఖాతాలపై ఈసీ కన్నేసింది. ఇందులో భాగంగా ఆయా బ్యాంకులతో ఎన్నికల సంఘం వరుస భేటీలు నిర్వహిస్తోంది. రోజువారీగా అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు చెలామణి అవుతున్న ఖాతా లిస్ట్‌ను ఇవ్వాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల ఎన్నికల అధికారితో పాటు సీఈవోకు కూడా లిస్ట్ పంపాలని సూచించింది. ఒకే ఖాతా నుంచి పెద్ద మొత్తంలో నగదు బదిలీ అయ్యే ఖాతాలపై ప్రధానంగా ఓ కన్నేసి పెట్టింది.



## కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దు

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్



నిజామాబాద్,అక్టోబర్24 : కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మవద్దని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణెశ్ అన్నారు. ఆ పార్టీ నాయకులు అబద్ధపు హామీలతో ప్రజలను మభ్య పెట్ట దానికి ప్రయత్నిస్తున్నారని విమర్శి ంచారు. తంలో కాంగ్రెస్ పాలన తీరు పై ప్రజలకు పూర్తి అవగాహన ఉన్నద ని, ఇప్పుడు ఎన్నికల సమయంలో ఎన్ని గ్యారంటీ హామీలతో కూడిన ప్ర చారం చేసినా వారు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలే తాము విజయం సాధించేందుకు దోహద పడుతాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన ఊహించని అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాల చూసి కాంగ్రెస్, బీజేపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. దీంతో తమ ప్రభుత్వం, ఎమ్మెల్యే అభ్యర్థులపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభావం ఏమాత్రం ఉండదన్నారు. మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకునేందుకు కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ జనరంజక పాలన, సంక్షేమ పథకాలు, యోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు తనకు అండగా ఉండేందుకు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

## కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

### కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్

జగిత్యాల,అక్టోబర్24 : ప్రతిక్షణం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సం జయ్ కల్వకుంట్ల అన్నారు. అన్నవర్గాల వారు ఏకమై కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయని అన్నారు. మరో మారు బిఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాగుతుందని నమ్ముతున్నరాని అన్నారు. ఈ క్రమంలో తనకు మద్దతు పలుకుతున్న కుల సంఘాల పెద్దలకు సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్టు వంటి ప్రజా సంక్షేమ పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటేసి ఆశీర్వదిస్తే రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, తెల్ల రేషన్ కార్డుదారులకు 5 లక్షల బీమా, ఆసరా పింఛను 5వేలకు పెంపు వంటి మరిన్నీ సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలప్పుడూ మాత్రమే వచ్చే ప్రతిపక్ష నాయకులు చెప్పే మాయమాటల వలలో ప్రజలు పడొద్దని సూచించారు.

## కాంగ్రెస్ మోసపూరిత హామీలు నమ్మొద్దు

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

కరీంనగర్,అక్టోబర్24 : కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్తున్న మోసపూర్తి హామీ లను నమ్మొద్దని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ సూచించారు. ప్రచారంలో ఆయన నేరుగా వెళ్లి ప్రజలను కలిసి మరోమారు గెలిపించాలని కోరుతున్నారు. కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటేయాలన్నారు. ఎమ్మెల్యే ఆశీర్వాద సభకు రాగా గ్రామస్తులు మంగళ హారతులు, బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. విజయం తథ్యమని తిలకం దిద్ది భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే కాంగ్రెస్ నాయకులు అబద్దపు పథకాలను ప్రచారం చేస్తూ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మొదటి నుంచి కాంగ్రెస్ మోసాలతో కూడుకున్న పార్టీ అని, అభివృద్ధి అంటేనే బీఆర్ఎస్ అని ప్రజలకు నిరంతరం అండగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, కాంగ్రెస్‌కు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం వృద్ధు లు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు అండగా ఉందన్నారు. రైతులకు రైతు బీమా, పెట్టుబడి సాయం, రుణ మాఫీ వంటి పతకాలతో అండగా ఉన్నది బీఆర్ఎస్ అని చెప్పారు. మూడోసారి అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని 90లక్షల మందికి కుటుంబానికి రూ.5లక్షల బీమా, సౌభాగ్యలక్ష్మి పథం ద్వారా నిరుపేద మహిళలకు నెలకు రూ.3వేలు ఫించన్, రూ.400కే గ్యాస్ సిలిండర్, అగ్రవర్ణాల పేదల కోసం నియోజకవర్గానికి ఒక రెషిడెన్సియల్ పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు.

## అభివృద్ధి పనులతోనే బిఆర్ఎస్ గెలుపు

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ధీమా

ఆదిలాబాద్,అక్టోబర్24 : తెలంగాణ రాష్ట్రంలో తొమ్మి దేండ్లలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధే ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్‌ను గెలిపి స్తుందని బీఆర్ఎస్ ఆదిలా బాద్ ఎమ్మెల్యే జోగు రామ న్న ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భా గంగా పలువురు సంఘం నాయకులతో సమావేశమ య్యారు. వార్డుల్లో పర్యటించి ముఖ్యకార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల ప్రజలను కలసి మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని, బీఆర్ఎస్ గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఆపద వస్తే పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేసీఆర్ చేపట్టిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. కేసీఆర్ చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.

## ప్రచారంలో ఇక కాంగ్రెస్ దూకుడు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలు రేవంత్, కోమటిరెడ్డి, ఉత్తమ్ తోపాటు పార్టీ ఇంచార్జి థాక్రే కూడా ప్రజల్లోకి వెళ్లనున్నారు. రోజుకు రెండు నియోజకవర్గాల్లో వీరంతా పర్యటించనున్నారు. ఈ నెల 26,27 తేదీలలో కాంగ్రెస్ నేతలు ఇంటింటికి ప్రచారానికి వెళ్లనున్నారు. ఈనెల 26న ఉమ్మడి వరంగల్ ,ఉమ్మడి నల్లగొండ ,హైదరాబాద్ లలో , 27న ఉమ్మడి రంగారెడ్డి , ఆదిలాబాద్, కరీంనగర్ ,మెదక్, నిజామాబాద్ లలో పర్యటన లు ఉండనున్నాయి. రెండు రోజుల్లో 40 నియోజకవర్గాల్లో పర్యటించేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. 10 మంది నేతలు రోజు కు రెండు నియోజక వర్గాల్లో ప్రచారం చేయనున్నారు.ఇంఛార్జి ఠాక్రే ,రేవంత్ రెడ్డి, భట్టి ,ఉత్తమ్ ,కోమటిరెడ్డి వెంక టరెడ్డి ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ ,శ్రీధర్ బాబు, మధుయాష్కీ, సీతక్క డోర్‌టూడోర్‌క్యాంపెయిన్ చేయనున్నారు. రాహుల్, ప్రియాంక ఇద్దరూ పూర్తిస్థాయిలో తెలంగాణ ఎన్నికల ప్రచారాన్ని తమ భుజాల మీద వేసుకోవాలని నిర్ణయించు కున్నారు. దీనికి తోడు పోలింగ్ టైం దగ్గరపడుతున్నప్పుడు ఒక భారీ బహిరంగ సభ పెట్టి సోనియాను ఆహ్వానించాలని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒకసారి అధికారం ఇవ్వమని ఆమెతోనే అప్పీల్ చేయించాలన్న ప్లా న్ ఉన్నట్టు తెలిసింది.లోక్‌సభ ఎన్నికలు కూడా సమీపిస్తున్న టైంలో తెలంగాణలో గెలిచి సాను కూల వాతావరణాన్ని సృష్టించుకోవడం చాలా అవసరం అని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నారు.

## మేడారం జాతర పనులకు 'కోడ్' అడ్డంకులు

హైదరాబాద్,అక్టోబర్24 : మేడారం మహా జాతర ముహూర్తం సమీపిస్తున్నా.. పనులు ప్రారంభం కాకపోవడంతో సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. పనుల కోసం రూ.75 కోట్లను ప్రకటించిన ప్రతిపాదనలకు సర్కార్? ఇంకా ఆమోదం తెలపలేదు. ఎన్నికల షెడ్యూల్? కూడా వెలువడడంతో నిధుల విడుదలకు ఆటంకం ఏర్పడిందనే చెప్పవచ్చు. ప్రసిద్ధి చెందింది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ మహా జాతర.. ఆద్యంతం కోలాహలంగా జరుగుతుంది. వనంలో కొలు వైన తల్లులు జనంలోకి వచ్చే వేళ.. మేడారం జన సంద్రమవుతుంది. సమ్మక్క, సారలమ్మలను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్?గఢ్?, మహారాష్ట్ర, ఝార?ండ్ వంటి తదితర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. జంపన్నవాగులో స్నానాలను ఆచరించి.. వనదేవతలను దర్శించుకుంటారు. బంగారాన్ని కానుకగా సమర్పించి.. భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారు.ప్రతి రెండేళ్లకోసారి ఎంతో వైభవంగా జరిగే మేడారం మహా జాతర ..వచ్చే ఏడాది ఫిబ్రవరి నెల 21న ప్రారంభమై.. 24న ముగుస్తుంది. కోటిన్నరకు పైగా భక్తులు జాతరకు తరలివస్తారు. ఇందుకోసం ప్రతిసారి ఆరు నెలల ముందు నుంచే అధికారులు పనులను ప్రారంభిస్తారు. ఈసారి రూ.75 కోట్లతో 21 శాఖల అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేసి.. సర్కార్? ఆమోదం కోసం పంపినా ఆమోదం కాలేదు. నిధుల విడుదల కాకపోవ డంతో జాతర పనులకు మోక్షం కలుగలేదు. నిధుల విడుదలకు ఎలక్షన్ కోడ్ అడ్డంకే అసలు కారణం. దీంతో జాతర పనులు అన్నీ ఎక్కడివక్కడే అలాగే ఆగిపోయాయి. వరదల కారణంగా గతంలో చేసిన నిర్మాణాలు, రహదారులు దెబ్బతిన్నాయి. విద్యుత్? స్తంభాలు పడిపోయాయి. వీటిని మరమ్మతు చేస్తూనే.. నీటి ట్యాంకులు, స్నానపు ఘట్టాలు, కల్యాణ కట్టలు, భక్తులకు షెడ్లు, మరుగుదొడ్లు నిర్మించాలి. ఇంకా ఆలయానికి రంగులు, విద్యుత్?, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి తదితర పనులు ఇంకా పూర్తి చేయాల్సి ఉంది.

# కామారెడ్డి బరిలోనే ఉంటా

### కెసిఆర్‌పై పోటీ చేసి గెలుస్తా

### ఓటమి భయంతో బిఆర్ఎస్ దుష్ప్రచారం

కామారెడ్డి,అక్టోబర్24 : కెసిఆర్ పోటీచేసినా..ఎవరు వచ్చినా.. కామారెడ్డి నియోజకవర్గం నుంచే పోటీ చేసి తీరుతానని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. తాను మరో నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతారన్న వార్తలను కొట్టి పారేశారు. తన పుట్టుక, చావు కామారెడ్డితోనే ముడిపడి ఉన్నాయని అన్నారు. గజ్వేల్‌లో ఓటమి భయంతోనే కెసిఆర్ ఇక్కడికి వస్తున్నారని, ఇక్కడా ఆయనకు భంగపాటు తప్పదని అన్నారు. అయితే తను అభ్యర్థిగా ఉంటే ఓటమి తప్పదని భయడపుతున్న అధికార పార్టీ నేతలు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని షబ్బీర్ అలీ మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇద్దరు ప్రజాక్షేత్రంలో నిలబడితే ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. కేసీఆర్ అధర్మయుద్ధం చేస్తున్నారన్న షబ్బీర్ అలీ, నా నిజాయితీ నిరూపించుకుంటానన్నారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు షబ్బీర్ అలీ ఆసక్తి చూపడం లేదని, మరో నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారంటూ కొన్ని రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి నుంచి బరిలోకి దిగడంతో నియోజకవర్గం మారుతున్నారన్న విమర్శలు వచ్చాయి. కామారెడ్డిని వదిలేసి ఎల్లారెడ్డి నుంచి పోటీ చేసేందుకు షబ్బీర్ అలీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని ప్రచారం జరిగింది. కొన్ని రోజుల వస్తున్న పుకార్లకు షబ్బీర్ అలీ తాజాగా చెక్ పెట్టారు. కేసీఆర్ పోటీ చేసినా సరే కామారెడ్డి నుంచే బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి షబ్బీర్ అలీ రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తొలిసారి 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి యుసుఫ్ అలీపై గెలుపొందారు. 2004 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఉప్పునూతల మురళీధర్ గౌడ్ పై విజయం సాధించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తొలి కేబినెట్‌లో



విద్యుత్ శాఖా మంత్రిగా పని చేశారు.

# కారుకే గెలుపు అవకాశాలు

(మొదటిపేజీ తరువాయి)

లేదని సంస్థ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

### బీఆర్ఎస్‌కు 44.62శాతం ఓట్లు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 'మిషన్ చాణక్య' రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం నిర్వహించింది. 'నా రాష్ట్రం–నా ఓటు–నా నిర్ణయం' ట్యాగ్‌లైన్‌తో పరిశోధన నిర్వహించి సంస్థ ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయా అధ్యయన నివేదికను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 117 నియోజకవర్గాల్లో 14 లక్షల శాంపిళ్లను అధ్యయనం చేసిన సంస్థ ఆయా వివరాలను వెల్లడించింది. మే నెలకు ముందు, మే నుంచి ఇప్పటి వరకు రెండు విడతల్లో ఈ సంస్థ అధ్యయనం చేసింది. మే నెల ముందు వరకు బీఆర్ఎస్‌కు 46.75 శాతం ఓట్లు, మే నుంచి ఇప్పటి వరకు 44.62 శాతం ఓట్లు వస్తాయని మిషన్ చాణక్య సంస్థ చైర్మన్ ఏ శివకేశవ్ వెల్లడించారు. మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల తర్వాత మహిళావర్గం నుంచి సానుకూలత వ్యక్తమవుతున్నదని శివకేశవ్ తెలిపారు. తాము ఏ పార్టీకి అనుకూలం కాదని, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలనే ఈ నివేదికను వెల్లడించామని స్పష్టం చేశారు.

### పార్టీలు గెలుచుకొనే సీట్లు సామాజిక వర్గాలవారీగా బీఆర్ఎస్‌కు మద్దతు

సామాజిక వర్గాలవారీగా తీసుకొంటే బీఆర్ఎస్‌కు బీసీలు 45.97, ఓసీలు 41.20, ఎస్సీలు 43.17, ఎస్టీలు 44.45 శాతం, మైనార్టీలు 48.31 శాతం చొప్పున మద్దతుగా నిలుస్తున్నారు. బీజేపీకి 24.60 శాతం మంది బీసీలు మాత్రమే మద్దతిస్తున్నారు. ఇక ఓసీలు 24.89, ఎస్సీలు 16.60, ఎస్టీలు 16.41, మైనార్టీలు 5.52 శాతం మాత్రమే ఆ పార్టీ పట్ల సర్వేలో సానుకూలత వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అన్ని వర్గాల మద్దతును పొందలేకపోతున్నది. ఆ పార్టీకి బీసీల అండ 26.70శాతం మాత్రమే కాగా, ఓసీలు 29.62, ఎస్సీలు 33.67, ఎస్టీలు 37.16,, మైనార్టీలు 36.41శాతం మాత్రమే అనుకూలంగా ఉన్నారు. మైనార్టీల్లో ముస్లింలు 48.32, క్రిస్టియన్లు 50.23, ఇతర మైనార్టీలు 46.38 శాతం బీఆర్ఎస్‌కే జై కొడుతున్నారు. కార్మికుల్లో 44.14, గృహిణుల్లో 50.29, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 38.97, ప్రైవేట్ ఉద్యోగుల్లో 38.95, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 40.35, నిరుద్యోగుల్లో 37.98, వ్యాపారుల్లో 43.34, విద్యావేత్తల్లో 45.08శాతం ఓటర్లు గులాబీ పార్టీవైపే ఉన్నారు. ఆసరా పెన్షన్‌దారుల్లో 52.13 శాతం, దివ్యాంగుల్లో 51, రైతుల్లో 48.52 శాతం ప్రభుత్వ పట్ల సానుకూలంగా ఉన్నారు.కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ మధ్య తేడా 11 శాతం రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న హడావిడికి.. సర్వే ఫలితాలకు అస్సలు పొంతన ఉండటం లేదు. కాంగ్రెస్ నేతలు ప్రమాణస్వీకార తేదీలు.. నేనే సీఎంనంటూ ప్రగల్భాలు పలుకుతుండగా, క్షేత్రస్థాయిలో వాస్తవాలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. మిషన్ చాణక్య సర్వేలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ మధ్య ఓట్ల శాతం తేడాయే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తున్నది. బీఆర్ఎస్‌కు 44.62 శాతం, కాంగ్రెస్‌కు 32.71 శాతం ఓట్లు వస్తాయని మిషన్ చాణక్య సంస్థ వెల్లడించింది. అంతే ఈ రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా 11.91 శాతం. ఒక్కోసారి ఓట్ల శాతం రెండు, మూడు శాతం ఉండగా ఫలితాల్లో భారీ తేడాలున్న సందర్భాలెన్నో ఎన్నికల్లో జరిగాయి. ఈ లెక్కన 11 శాతం తేడా ఉందంటేనే కాగ్రెస్ ఏ దశలోనూ పోటీనిచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

# కుర్చీ కోసం పార్టీలు మారే రకం రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి డీఎన్ఏలు మ్యాచ్ కావట్లేదని అన్నారు. మేం ఎవ్వరికీ బీ టీం కాదని, మేం తెలంగాణ ప్రజల టీం అని మంత్రి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఎప్పటికి ఒకటి కాదన్నారు. నీళ్లు, నూనె ఎప్పుడైనా కలుస్తాయా? ఇది కూడా అంతేనని స్పష్టం చేశారు. కేసీఆర్‌కి పనితనం తప్ప పగతనం లేదని, కేసీఆర్ తలుచుకుంటే రేవంత్ రెడ్డిని ఓటుకు నోటు కేసులో జైల్లో వేసేవారన్నారు. పక్క రాష్టాల్లో చూస్తున్నాం. వాళ్లు గెలవగానే వీళ్లను జైలుకు పంపిస్తారు. వీళ్లు గెలవగానే వాళ్లని జైలుకి పంపిస్తారు. అలాంటి పరిస్థితి తెలంగాణలో లేదన్నారు. ఈ నెల 30న నారాయణఖేడ్ నియోజక వర్గంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ జరగనుంది. సభ ఏర్పాట్లను మంత్రి హరీష్ రావు పరిశీలించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిలపై మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ నేపథ్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి మండలం ఫసల్‌వాదిలోని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ఇంటికి మంత్రి హరీష్ రావు వెళ్లారు. సంగారెడ్డి బీఆర్ఎస్ టికెట్ ఆశించి మాణిక్యం భంగపడ్డారు. టికెట్ దక్కకున్నా సరే పోటీలో ఉంటానని ఇప్పటికే మాణిక్యం ప్రకటించారు. మాణిక్యం ను గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ అధిష్టానం బుజ్జగిస్తున్నారు. నచ్చజెపేందుకు మంత్రి హరీష్ రావు ఇంటికి వచ్చారు. సంగారెడ్డి మండలం ఫసల్‌వాదిలోని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ఇంటికి మంత్రి హరీష్ రావు వెళ్లారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ద్రోహులకు.. తెలంగాణ కోసం గడ్డి పోచల్లా పదవి త్యాగాలు చేసిన వారి మధ్య ఈ సారి ఎన్నికల్లో పోటీ జరగనుందన్నారు. కేసీఆర్ చేతిలో తెలంగాణ రాష్టం ఉంటేనే సుభిక్షంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ అంటేనే మాటలు, మూటలు, ముఠాలు, మంటలని విమర్శించారు. నాడు ఓటుకు నోటు – నేడు నోటుకు సీటు కాంగ్రెస్ తీరు అని తెలిపారు. తెలంగాణ కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయని కిషన్ రెడ్డి రాష్టాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని హరీష్ రావు అన్నారు. ధరణి వద్దు అని అంటే పటేల్ వ్యవస్థ మళ్ళీ తెచ్చినట్టేనన్నారు. సంగారెడ్డిలో ఈ సారి కచ్చితంగా బీఆర్ఎస్ జెండా ఎగారేస్తామన్నారు. చింతా ప్రభాకర్ గెలుపునకు కృషి చేస్తానని మాణిక్యం హామీ ఇచ్చారని హరీష్ రావు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎన్నికల వాతావ రణం చెడగొట్టద్దని సూచించారు. నీటి సుంకం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. బీసీలకు పెద్దపీట వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. బీఆర్ఎస్ అంటే బీసీల ప్రభుత్వమని స్పష్టం చేశారు. వేయి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో ప్రగతికి నిదర్శన మన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలను బీజేపీ కాపీ కొడుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ 65 ఏళ్లలో చేసింది ఏమిలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ఎన్నికల గాంధీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఇక్కడ పర్యటించి ఎన్నికల వాతావరణం చెడగొట్టద్దన్నారు. రాష్ట్ర విభజన హామీలు రాహుల్ గాంధీ ఒక్కనాడైన పార్లమెంటులో అడిగారా అని ప్రశ్నించారు.

# మేడిగడ్డ బ్యారేజ్ కుంగడంలో కుట్రకోణం

(మొదటిపేజీ తరువాయి)

ఫిర్యా దు చేశారు. కాగా పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ 3, 4 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కేసుపై విచారణకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పిల్లర్ కింద భారీ శబ్దం వచ్చిందని ఫిర్యాదు ఇవ్వడంతో ఆ కోణంపై పోలీసులు దృష్టి పెట్టనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ఇది జరగడంతో ఏదైనా కుట్ర జరిగిందా అనే కోణంలో పోలీసులు ఆరా తీయనున్నారు. కొన్న అసాంఘిక శక్తులు ప్రభుత్వానికి చెందిన ఈ బ్యారేజీకి నష్టం కలిగించారని ఘటన జరిగిన సమయంలో డ్యూటీలో ఉన్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికాంత్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపించాల్సిందిగా పోలీసులకు విజ్ఞప్తి చేశారు. మహదేవ్‌పూర్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌కు ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదులో పై అనుమానాన్ని వ్యక్తం చేశారు. భారీ శబ్దం వచ్చేంతవరకూ బ్యారేజీ బ్రిడ్జిమీద వాహనాల రాకపోకలు యధావిధిగానే జరిగాయని స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం 6.20 గంటలకు భారీ శబ్దం వచ్చిందని, ఆ వెంటనే ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన ఫోర్‌మాన్ బిద్యుత్ దేబ్‌నాథ్‌తో కలిసి ఘటనా స్థలం దగ్గరికి వెళ్ళి చూశామని, ఏడవ నెంబర్ బ్లాక్‌లో 19-21 పిల్లర్ల మధ్య ప్రాంతంలో బ్యారేజీ మీద ఉన్న రోడ్డు బ్రిడ్జి శ్లాబ్, పిట్టగూడ కుంగిపోయినట్లు గమనించామని, ఇది మహారాష్ట్ర సరిహద్దువైపు చోటుచేసుకున్నదని ఆ ఫిర్యాదులో రవికాంత్ పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు పబ్లిక్ ప్రాపర్టీ విధ్వంస నిరోధక చట్టంలోని సెక్షన్ 3 కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విపక్షాలన్నీ నిర్మాణ లోపం, నాణ్యత లేకపోవడం, మానవ తప్పిదం, ఇంజనీరింగ్ డిజైన్‌లోనే పొరపాటు ఉండడం.. ఇలాంటి విమర్శలు వస్తున్న సమయంలో పోలీసులకు కుట్ర కోణంలో ఫిర్యాదు చేయడం..పోలీసులు కేసు నమోదు చేయడం ఆసక్తికరంగ మారింది. మరో వైపు మేడిగడ్డ బ్యారేజ్ ను కేంద్ర బృందం పరిశీలించింది. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యుల కమిటీ.. మంగళవారం కుంగిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీని పరిశీలించింది. సుమారు రెండు గంటల పాటు కుంగిన 20వ పిల్లర్ తోపాటు18, 19, 21వ పిల్లర్లను కేంద్రం బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. పగుళ్లు వచ్చిన డ్యాం, క్రస్ట్ గేట్లను పరిశీలించిన కేంద్ర బృందం సభ్యులు.. బ్యారేజీ డిజైన్, నిర్మాణం వివరాలను రాష్ట్ర ఇరిగేషన్ అధికారుల నుండి వివరాలు రికార్డు చేసుకున్నారు. బ్యారేజీ పటిష్టత, జరిగిన నష్టంపై కేంద్ర బృందం అంచనా వేసింది. కేంద్రం బృందం ఇచ్చే నివేదిక కూడా కీలకం కానుంది. డిజైన్ లోపం లేదా.. నిర్మాణ లోపం ఉంటే కేంద్ర బృందం ఆ విషయాన్ని వెల్లడించే అవకాశం ఉంది. విద్రోహ చర్య అయితే.. ఆ విషయాన్ని కూడా కేంద్ర బృందం వెల్లడించే అవకాశం ఉంది. ఒక వేళ కేంద్ర బృందం... నాణ్యతాలోపం లేదా డిజైన్ లోపం వల్ల అనే నివేదిక ఇస్తే.. ప్రభుత్వం.. తమ తప్పును ఇతరులపై నెట్టడానికి విద్రోహచర్య అనే ప్రచారం చేస్తున్నదన్న విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

## మిజోరాలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

మిజోరాం,అక్టోబర్24 : మిజోరాం అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ తన మేనిఫెస్టోను విడుదల చేసింది. అధికారంలోకి రాగానే రూ. 750కి ఎల్‌పిజి సిలిండర్, నెలకు రూ. 2 వేలు పెన్షన్, రూ. 15 లక్షల వరకు ఆరోగ్య బీమా ఇస్తామని హామీలు ఇచ్చారు. మిజోరం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఎంపీసీసీ) ముఖ్య అధికార ప్రతినిధి రోనాల్డ్ సప తలై మీడియాతో మాట్లాడుతూ.. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ సమర్థంగా, పారదర్శకంగా, అవినీతి రహిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్టంలో కనెక్టివిటీ, విమానాశ్రయం, విద్యుత్ తదితర మెరుగైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అంతేకాకుండా.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, పారిశ్రామికవేత్తలకు స్టార్టప్ ఫండింగ్ కేటాయింపు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడితే.. కాంగ్రెస్ యంగ్ మిజో ఎంటర్‌ప్రెన్యూర్ ప్రోగ్రామ్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

## ఉమ్మడి జిల్లాలో 10 సీట్లు కాంగ్రెస్‌వే

### కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ అసమ్మతి నేతలు: పొంగులేటి

ఖమ్మం,అక్టోబర్24 : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అసమ్మతి వర్గీయుల ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ భాయ్ బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు టీఆర్ఎస్ పార్టీ అసమ్మతి వర్గీయులు సిద్ధమయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోటీలో ఉంటారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడుతాం. ప్రాజెక్టుల నిర్మాణంలో లక్ష కోట్ల అవినీతి జరిగింది. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది. వచ్చే ఎన్నికలలో వారికి తగిన బుద్ధి చెబుతామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

## బోరబండ ఇన్‌స్పెక్టర్‌పై వేటు

### విధుల్లో నిర్లక్ష్యంతో సిపి చర్యలు

హైదరాబాద్,అక్టోబర్24 : హైదరాబాద్ బోరబండ ఇన్‌స్పెక్టర్‌పై వేటు పడింది. విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో సీపీ సందీప్ శాండిల్య సీపీ ఆఫీస్‌కి అటాచ్ చేశారు. పలు కేసుల్లో అవినీతి ఆరోపణలు రావడంతో సీపీ చర్యలకు ఉపక్రమించారు. ఈ ఉదయం హైదరాబాద్ పోలీస్ కమిష నర్ సందీప్ శాండిల్య.. బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తని ఖీలు అనంతరం బోరబండ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్‌పై వేటు వేశారు. అంతేకాకుండా మహిళల వేధింపుల కేసులను కూడా నీరు గార్చారన్న అభియోగాలు కూడా ఉన్నాయి. ఓ రాజకీయ నేత కనుసన్నల్లో పని చేస్తు న్నారనే ఆరోపణలు చోటుచేసుకున్నాయి. వీటితో పాటు పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారిపై అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు గతంలో ఫిర్యాదులు ఉన్నాయి. అలాగే రౌడీ షీటర్ల రికార్డ్ మెయింటైన్స్ కూడా సరిగ్గా చేయలేదని గుర్తించారు. ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లను గుర్తుపట్టక పోవడంతో సీపీ ఈ చర్యలకు దిగారు.

## ఎస్సార్ నగర్‌లో యువకుడి దారుణ హత్య

హైదరాబాద్,అక్టోబర్24 : నగరంలో క్రైమ్ రేటు రోజురోజుకు పెరిగిపోతుంది. నడిరో డ్డుపైనే హత్యకు తెగబడుతున్నారు కొంద రు. కక్షలు, కార్పణ్యాలతో రగిలిపో తు న్నారు. దొరికిన వాడిని దొరికిన చోట అత్య ంత దారుణంగా హత్య చేస్తున్నటువంటి ఘటనలు తరచూ ఎక్కడో ఒక దగ్గర జరు గుతూనే ఉన్నాయి. దీంతో రోడ్లమీద వెళ్ళేట టువంటి పబ్లిక్ తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారు.. కళ్ళముందే ఓ వ్యక్తిని అత్యంత దారుణంగా హత్య చేస్తున్నా.. పబ్లి క్ భయంలో ఏం చేయలేని పరిస్థితి ఉంది. తాజాగా ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరి ధిలో చోటుచేసుకుంది.. దాసరం బస్తీలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాం తంలో తరుణ్ అనే యువకుడు మరి కొంత మంది స్నేహితులతో కలిసి మద్యం సేవిం చాడు. అందులో షరీఫ్ అనే ఒక రౌడీషీటర్ తో మృతుడు తరుణ్ తో గొడవ అయినట్లు సమాచారం. ఆ గొడవ కాస్త మితిమీర డం తో హత్యకు దారితీసింది. తరుణ్ ను అత్య ంత దారుణంగా బండరాయితో మోది హ త్య చేశాడు షరీఫ్.ఘటనను చూసిన కొంత మంది స్థానికులు భయభ్రాంతులకు గురై అరవడంతో అక్కడినుండి దుండగులు పరారయ్యారు. స్థానికులు 100 కు కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో.. సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు.. తరుణ్ ఆసుపత్రికి తరలించారు.

# వేడెక్కుతున్న తెలంగాణ రాజకీయం

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎత్తులు పైఎత్తు రాజకీయాలు నడుస్తున్నాయి. ఎదుటి పార్టీని దెబ్బతీయడమెలా అన్న రీతిలో సాగుతున్నాయి. మేమే బెటర్ అన్న రీతిలో మాటలు తూటాల్లా దూసుకుపోతున్నాయి. కాంగ్రెస్ కొంతమందిని వదలించుకుంటే బిఆర్ఎస్ చేర్చుకుంటోంది... బిజెపి, బిఆర్ఎస్‌లో ఇమడలేని వారు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఈ విషయంలో బిజెపి మాత్రం బాగా వెనక బడిందనే చెప్పాలి. టిక్కెట్ల కేటాయింపులో పెద్దగా మార్పులు లేకున్నా..బిఆర్ఎస్ ముందుగానే సీట్లను ప్రకటించి ప్రచారంలో దూకుడు పెంచింది. రాహుల్,ప్రియాంకలు రాకతో కాంగ్రెస్‌లో జోరు పెరిగింది. ఇకపోతే కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడేసేలా చేరికలకు బిఆర్ఎస్ పదును పెట్టింది. తమ పార్టీ నుంచి తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, రేఖా నాయక్ లాంటి ప్రముఖులు పోయినా పట్టించుకోలేదు. దానిని కప్పిపుచ్చుకునేందుకు పొన్నాల లక్ష్మయ్య,చెరకు సుధాకర్, టిడిపి నుంచి రావుల చంద్రశేఖర్ రెడ్డి లాంటి వాళ్లను పార్టీలోకి కొత్తగా చేర్చుకుంది. కెసిఆర్ పంచన చేరడం ధృతరాష్ట్ర కౌగిలి అని చాలామంది గుర్తించారు. కొందరు గుర్తించలేక వాటేసుకుందామని వెళ్లి రుచిచూడ బోతున్నారు. వాడుకుని వదిలేసేయడంలో కెసిఆర్‌ను మించిన రాజకీయనేత దేశంలోనే లేదని చెప్పవచ్చు.ఇదే క్రమంలో పరస్పర విమర్శలు, అభివృద్ధి పథకాలు, కరెంట్ కష్టాలు ఇలా పలు అంశాలపైనా విమర్శలు, ప్రతివిమర్శలతో తెలంగాణ రాజకీయ వేడెక్కింది. ఇకపోతే తెలంగాణ ఎన్నికలు అందరికీ ప్రతిష్టాత్మకంగా మారాయి. ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్‌లో ఈసారి అధికారమే లక్ష్యంగా ఎత్తులు పై ఎత్తులతో దూసుకుపోతున్నాయి. ఈసారి ఎలాగైనా సరే హ్యాట్రిక్ కొట్టాలని బీఆర్ఎస్.. ఎట్టి పరిస్థితుల్లో సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని కానివ్వకూడదని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో పలు ప్రముఖ సంస్థలు విడుదల చేస్తున్న ఎన్నికల సర్వేలతో పార్టీ అధినేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయ్. ఇప్పటి వరకూ విడుదల అయిన దాదాపు అన్ని సర్వేలు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారమని తేల్చేశాయి. ఈ క్రమంలో బిఆర్ఎస్ దూకుడు పెంచింది. ప్రచారంలో కొత్త ఎత్తుల తో ముందుకు సాగుతోంది. ప్రజలకు తాము చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు. సర్వే సంస్థలు పోటిపడి తమకు తోచిన విధంగా వివరాలు వెల్లడిస్తున్నాయి. తాజాగా మరో ప్రముఖ సంస్థ.. ఇండియా టుడే-సీఓటర్ తమ సర్వేను రిలీజ్ చేసింది. ఈ సర్వేలో కూడా కాంగ్రెస్‌దే హవా అని తేలిపోయింది. ప్రస్తుతం ఈ సర్వే తెలంగాణ రాజకీయాల్లో, ఎన్నికల్లో పెను సంచలనంగా మారింది. తాజా సర్వేను బట్టి చూస్తే బీఆర్ఎస్ షాకేనని చెప్పుకోవచ్చు. అయితే.. బీజేపీ ఇప్పుడున్న పరిస్థితి నుంచి ఏ మాత్రం పుంజుకున్నా ప్రభావం ఉండదని సర్వే తేల్చేసింది. ఇండియా టుడే-సీ ఓటర్ సర్వే ప్రకారం కాంగ్రెస్ 54 సీట్లు గెల్చుకుంటుందని చెప్పింది.బీఆర్ఎస్ 49 సీట్లకే పరిమితం అవుతుందని చెప్పింది. బీజేపీ 8 సీట్లు గెల్చుకుంటుందని తేల్చింది. ఇందులో కాంగ్రెస్ 39 శాతం, బీఆర్ఎస్ 38 శాతం ఓట్లను సాధిస్తుందిన కూడా తేల్చింది. అయితే ఇండియా టుడే- సీ ఓటర్ సర్వేను నిశితంగా పరిశీలిస్తే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నువ్వా- నేనా అన్నట్లుగా పోటీ ఉందని స్పష్టంగా అర్థం అవుతోంది. అంతేకాదు.. కేసీఆర్ పాలనా వైఫల్యాలను సైతం సీఓటర్ సర్వే నిశితంగా చర్చించి.. వివరించింది కూడా. ఈ సర్వేతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఎనలేని ఉత్సాహం వచ్చింది. మరోవైపు.. ఇంత పెద్ద సంస్థ చేసిన సర్వేలోనే ఇన్ని సీట్లు వస్తాయని తేలిందంటే పరిస్థితి ఏంటని గులాబీ పార్టీ పెద్దలు ఆలోచనలో పడ్డారని ప్రచారం సాగుతోంది. ఇప్పటి వరకూ సొంత సర్వేలు.. సొంత సంస్థలతోనే కాంగ్రెస్ ఇలా చేయించిందని విమర్శలు గుప్పించిన బీఆర్ఎస్ నేతలు.. తాజా సర్వేపై ఎలా రియాక్ట్ అవుతారనేదానిపై రాష్ట్ర ప్రజల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే ఇక్కడో విషయం గమనించాలి. కాంగ్రెస్ అత్యధికంగా సీట్లు సాధించినంత మాత్రాన అధికారం దక్కించయుకోవడం కల్ల. ఎందుకంటే ఇక్కడ బిజెపికి వచ్చే 8 సీట్లు, ఎంఐఎంకు వచ్చే సీట్లు కూడా బిఆర్ఎస్ ఖాతాలో పడతాయని గుర్తించడం లేదు. ఇవన్నీ లెక్కలు వేయడంలో కెసిఆర్‌ను మించిన వారు ఉండరు. కాంగ్రెస్‌కు పూర్తిస్థాయి మెజార్టీ వస్తే తప్ప బిఆర్ఎస్ ఓడిందని చెప్పడానికి లేదు. సర్వేలు ఎలా ఉన్నా లెక్కలు వేరుగా ఉంటాయి. అందుకే కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడేసాలా ప్రచారహోరు సాగిస్తోంది. బిసిలకు కాంగ్రెస్ వ్యతిరేకమనే ప్రచారం చేపట్టింది. తాజాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు, పీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీసీ నేతల విషయంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతల తీరును నిరసిస్తూ డాక్టర్ చెరుకు సుధాకర్ ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఇప్పుడు ఏ పదవీ లేకపోయినా భరించవచ్చు గానీ ఆత్మగౌరవం లేని రాజకీయ ప్రయాణం నిష్ప్రయోజనం అని భావించి రాజీనామా చేస్తున్నట్టు చెరుకు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో ఆర్థిక పరిపుష్టి కలిగిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని, మధుయాష్కీ వంటి బీసీల నేతల స్థాయిని తగ్గిస్తూ అవమానకరంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చెప్తున్న సామాజిక న్యాయం కేవలం రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ మాటల్లో తప్ప ఆచరణలో లేదని విమర్శించారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు సీట్లు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ చివరకు మోసం చేసిందని దుయ్యబట్టారు. బీసీలకు కేటాయించిన 12 సీట్లలో ఐదు చోట్ల ఎప్పుడూ కాంగ్రెస్‌కు డిపాజిట్ రాలేదని చెప్పారు. వీటిని పట్టుకుని బీసీలకు 12 సీట్లు ఇచ్చామంటూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెక్కిరింపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పొన్నాల లక్ష్మయ్య రాజీనామా సమయంలో రేవంత్‌రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మొత్తంగా బిసిల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రచారాన్ని ఉధృతం చేసింది.

# బిఆర్ఎస్ ప్రచారంలో అగ్రభాగాన ఆ ముగ్గురు

- ఊరూవాడా చుట్టేస్తూ జోరుగా ప్రచారం
- విపక్షాల విమర్శలకు పదునైన ప్రతివిమర్శలు
- ప్రచారంలో దూసుకుపోతున్న కెటిఆర్, హరీష్, కవితలు







హైదరాబాద్,అక్టోబర్24 : బిఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. పార్టీలో స్టార్ కాంపెయినర్లుగా ఉన్న కెటిఆర్, హరీష్ రావు, కవితలు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ ముగ్గురే ఎన్నికల బాధ్యతల్ని పూర్తి స్థాయి లో తీసుకుని దూసుకుపోతున్నారు. ఎదుటి పక్షం చేసే విమర్శలను తిప్పికొడుతూ, ప్రజల్లో పథకాలను ప్రచారంలోకి తీసుకుని వెళుతున్నారు. ప్రధానంగా కరెంట్ కష్టా, మంచినీటి వెతలనుంచి ఎలా బయటపడ్డామో చెబుతున్నారు. ప్రతీరోజు అత్యధిక సమయం పార్టీ ప్రచారం కోసం కేటాయిస్తున్నారు. అన్ని నియోజకవర్గాలు చుట్టివచ్చేలా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించిన సిఎం కెసి ఆర్ తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటి ంచేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రచార సభల్లో పాల్గొనడం, అసంతృప్తి ఉన్న నేతల్ని బుజ్జగించడం, పార్టీలో చేరికల్ని ప్రోత్సహిం చడంతో పాటు..పార్టీ పరంగా ఇతర పార్టీల నేతలకు చురుకుగా కౌంటర్లు ఇస్తున్నారు. కేసీఆర్ పూర్తి స్థాయిలో బ్యాక్ గ్రౌండ్ వర్క్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. నియోజకవర్గాల్లో బహిరంగసభలకు ప్లాన్ చేస్తున్నారు. ఇక ఏరోజూ విడిచిపెట్టకుండా మొత్తం కేటీఆర్, హరీష్ రావు, కవితలే విస్తృతంగా పర్యటిస్తు న్నారు. అభ్యర్థుల్ని ప్రకటించిన తర్వాత తెలంగాణ సీఎం కేసీఆర్ దాదాపుగా నెల రోజుల పాటు బయటకు రాలేదు. కొద్ది రోజులు వైరల్ ఫీవర్..ఆ తర్వాత చెస్ట్ ఇన్ ఫెక్షన్ వల్ల రాలేదని కేటీఆర్ మీడియాకు చెప్పారు. అయితే ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఒక్క సారిగా యాక్టివ్ అయ్యారు. అభ్యర్థులకు బీఫామ్స్ ఇవ్వడంతో పాటు.. వరుసగా నాలుగురోజుల బాటు రోజుకు రెండు చొప్పున బహిరంగసభల్లో పాల్గొన్నారు. మళ్లీ దసరా పండుగ తర్వాత ప్రచారం ప్రారంభిస్తారని సమాచారం ఇచ్చారు. రోజుకు రెండు, మూడు సభల్లో ప్రసంగిస్తారు. అయితే కేసీఆర్ ప్రచారం కన్నా ఎక్కువగా తెర వెనుక పనులు చక్కబెట్టాడనికే ప్రాధాన్యం ఇస్తున్నారు. పార్టీ నేతలు గీత దాటకుండా చూసుకుంటున్నారు. అవసరమైన వారితో మాట్లాడుతున్నారు. పార్టీ వ్యవహారాలకు సంబంధించి కేసీఆర్ ముఖ్యమైన అంశాలను మాత్రమే పట్టించుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తల్ని యాక్టివ్ చేసి.. గ్రామ స్థాయికి ప్రచారం వెళ్లేలా చేసే బాధ్యతను కేటీఆర్,హరీష్ రావు, కవితలకు అప్పగించారు. ప్రత్యేకంగా వారికి కొన్ని ప్రాంతాలను కూడా కేటాయించినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ రాక ముందు నుంచే వీరు తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రచార కార్యక్రమాలు, చేరికలను సమన్వయపరుస్తున్నారు. పార్టీలో ఉండే అంతర్గత అసంతృప్తులను కూడా బుజ్జగిస్తున్నారు. మరోవైపు జాతీయ నేతలు తెలంగాణలో ప్రచారానికి వస్తున్నారు. వారు చేసే విమర్శలను తిప్పికొాడు తున్నారు. ఓ వైపు ప్రధాని మోదీ, అమిత్ షాలతో పాటు బీజేపీ ముఖ్య నేతలు.. మరో వైపు కాంగ్రెస్ పార్టీ నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ప్రచారానికి వస్తున్నారు. వారు కేసీఆర్ ను టార్గెట్ చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నా రు. కేసీఆర్ వారి విమర్శలపై స్పందించడం లేదు. బహిరంగసభల్లో కూడా కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని మాత్రమే అంటున్నారు కానీ రాహుల్ లేదా మోదీ తనపై చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వలేదు. అలాంటి బాధ్యతల్ని కేటీఆర్, కవిత,హరీష్ రావులు తీసుకున్నారు. మోదీ కి కూడా కేటీఆర్ ఘాటు కౌంటర్లు ఇచ్చారు. రాహుల్, ప్రియాం కా గాంధీల విమర్శలకూ . గట్టి సమా ధానా లు ఇచ్చారు. జాతీయ నేతల విమర్శలకు.. జాతీ య స్థాయిలో ప్రచారం ఇచ్చేలా రివర్స్ కౌంటర్ ఇవ్వడంలో ఈ ముగ్గురూ ముందు వరుసలో ఉంటూ వస్తున్నారు. కేసీఆర్ బహిరగంగా ప్రచార సభలకు మాత్రమే పరిమితం అవుతున్నారు.

# చంద్రయాన్-3 సక్సెస్‌తో ఇస్రోలో కొత్త ఉత్సాహం


- గగన్‌యాన్‌లో ప్రపంచ దేశాలతో పోటీ
- 2025 నాటికి పూర్తి స్థాయిలో ఆస్ట్రోనాట్‌ని స్పేస్‌లోకి పంపే లక్ష్యం



బెంగళూరు,అక్టోబర్24 : ఇప్పటికే చంద్రయాన్ 3 మిషన్ సక్సెస్‌తో ప్రపంచవ్యాప్తంగా ఇస్రో పేరు మారుమోగుతోంది. అంతరిక్ష రంగంలో మిగతా దేశాలకు ఏమీ తీసిపోమన్న సందేశాన్ని ఇస్తోంది. అటు కేంద్ర ప్రభుత్వం కూడా స్పేస్ ఇండస్ట్రీకి ప్రోత్సాహం అందిస్తోంది. ఫలితంగా..వరుస పెట్టి కీలకమైన ప్రయోగాలను చేపడుతోంది. అందులో భాగంగానే గగన్‌యాన్‌కి శ్రీకారం చుట్టింది. 2025 నాటికి పూర్తి స్థాయిలో ఓ ఆస్ట్రోనాట్‌ని స్పేస్‌లోకి పంపాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇస్రో గగన్‌యాన్ మిషన్ విజయవంతంగా పూర్తి కావడంతో శాస్త్రవేత్తలత్తో ఆనందం వెల్లివిరుస్తోంది. ఆస్ట్రోనాట్‌లను స్పేస్‌లోకి పంపించడంలో కీలకమైన టెస్ట్ చేసేందుకు ఈ ప్రయోగం చేపట్టిన ఇస్రో...సక్సెస్ అయింది. క్రూ ఎస్కేప్ సిస్టమ్ పైనే ప్రధానంగా దృష్టి పెట్టింది. ఆస్ట్రోనాట్‌లను సురక్షితంగా ల్యాండ్ చేసే ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఇది. క్రూ మాడ్యూల్ గాల్లో ఉన్నప్పుడు క్రూ ఎస్కేప్ సిస్టమ్ యాక్టివేట్ అవుతుంది. ఆ సమయంలో ÷÷-లట్ కండీషన్ ఏంటో తెలుసుకునేందుకు ఇస్రోకి వీలవుతుంది. క్రూ మాడ్యూల్ నుంచి క్రూ ఎస్కేప్ సిస్టమ్ విజయవంతంగా విడిపోతుందా లేదా అన్నది పరీక్షిస్తారు. ప్రస్తుతం చేసింది కూడా అదే. భవిష్యత్‌లోనూ మరిన్ని టెస్ట్‌లు చేసేందుకు ప్లాన్ చేసుకుంది ఇస్రో. మిషన్ అబార్ట్ అయ్యేలా సెట్ చేసింది. గగన్‌మిషన్‌తో ద్వారా ఇస్రో ముగ్గురు వ్యోమగాముల్ని స్పేస్‌లోకి పంపాలని లక్ష్యంగా పెట్టుకుంది. 400 కిలోమీటర్ల ఎత్తులోని ఆర్బిట్‌లోకి ఈ ముగ్గురినీ పంపాలనుకుంటోంది. మూడు రోజుల పాటు ఈ మిషన్ కొనసాగు తుంది. ఆ తరవాత వాళ్లను సురక్షితంగా భూమి మీదకి తీసుకురావడంతో ఈ మిషన్ పూర్తవుతుంది. బెంగళూరులోని శిక్షణా కేంద్రంలో ఈ ఆస్ట్రోనాట్‌కి శిక్షణ అందించనున్నారు. క్లాస్‌రూమ్ ట్రైనింగ్, ఫిజికల్ ఫిట్‌నెస్ ట్రైనింగ్, సిమ్యులేటర్ ట్రైనింగ్,లట్ సూట్ ట్రైనింగ్ ఇస్తారు. దశల వారీగా ఈ మిషన్‌ని ప్రయోగించనుంది ఇస్రో. ఇప్పటికే తొలి దశ విజయవంతంగా పూర్తైంది. ఈ మిషన్ కోసం 90 బిలియన్‌ల ఖర్చు చేయనుంది ఇస్రో. ఇప్పటికే సోవియట్ యూనియన్, అమెరికా, చైనా స్పేస్‌లో వ్యోమగాముల్ని పంపాయి. గగన్‌యాన్ మిషన్ సక్సెస్ అయితే...ఈ జాబితాలో భారత్ కూడా చేరనుంది. తొలి దశ పూర్తయ్యింది కాబట్టి ఇకపై పూర్తి స్థాయిలో దీన్ని ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది ఇస్రో. వచ్చే ఏడాది ఓ హ్యూమనాయిడ్ రోబోని గగన్‌యాన్ స్పేస్ క్రాఫ్ట్ ద్వారా పంపేందుకు ఇస్రో అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఫిమేల్ రోబోకి అనే పేరు కూడా పెట్టింది. 2019లోనే ఈ ఫిమేల్ హ్యూమనాయిడ్‌ని ప్రపంచానికి పరిచయం చేసింది. తొలిసారి 1984లో భారతీయుడైన రాకేశ్ శర్మ రష్యన్ స్పేస్ క్రాఫ్ట్‌లో అంతరిక్షంలోకి వెళ్లాడు. అక్కడ దాదాపు 21 రోజుల 40 నిముషాల పాటు ఉన్నాడు.

# కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

- కాంగ్రెస్,బిజెపిలను నమ్మే స్థితిలో లేని ప్రజలు
- ప్రజలే ముందుండి బిఆర్ఎస్‌ను గెలిపించే లక్ష్యం
- ఏకపక్షంగా సాగుతున్న ఎన్నికల ప్రచారం : మంత్రి వేముల



నిజామాబాద్,అక్టోబర్24 : రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వం ఉంటేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దీనిని నమ్మి మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీలో అనేకులు చేరారని, ఇంకా చేరుతారని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన ప్రచారంలోనే బిఆర్ఎస్ విజయం ఖాయమైపోయిందని అన్నారు. ఎన్నికలు ఏకపక్షంగా జరగబోతున్నాయని అన్నారు. కాంగ్రెస్, బిజెపిలను నమ్మి మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా చేరని అన్నారు. కేసీఆర్ ఎంతసేపు ప్రజలకు ఏం చేయాలో ఆలోచిస్తారని మంత్రి స్పష్టం చేశారు. మంచినీళ్లు, కరెంట్, ప్రాజెక్టులు ఎలా ఇవ్వాలో కేసీఆర్ ఆలోచించి పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కేసీఆర్‌కు పని మీద, ప్రజల మీద ధ్యాస, అట్టడుగు వర్గాలపై ప్రేమ ఉండబట్టే.. నా రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆలోచిస్తున్నాడని అన్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను మూడోసారి గెలిపించు కోవాలన్న పట్టుదల ప్రజల్లో కనిపిస్తోందని అన్నారు. ఇవాళ రాష్ట్రం సంతోషంగా సుభిక్షంగా ఉందంటే దానికి కారణం కేసీఆర్. కేసీఆర్ ఉన్న తొమ్మిదిన్నరేండ్లలో కరువు, కర్ఫ్యూ లేదు. కాంగ్రెసోళ్లు వస్తే కరువులు, కర్ఫ్యూలు తప్పకుండా వస్తాయని వేముల హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగంలో ఉండి, కరుడుగట్టిన ఉద్యమకారుడిగా పని చేసిన వారంతా ఇప్పుడు కెసిఆర్ వెన్నంటి నడుస్తున్నారని, తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డవారు. ఇవాళ బాగా ఆలోచించి ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ వెన్నంటి నడుస్తున్నారని అన్నారు. ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి వల్ల కాంగ్రెస్ నిండా మునగడం ఖామని ధ్వజమెత్తారు. బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డేమో ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయారు. వెన్నుచూపి పారిపోయిన వారు వారైతే...తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడిన నేత కేసీఆర్ అని తెలిపారు. నిన్న మొన్న రాహుల్ గాంధీ వచ్చి చేసిన విమర్శల్లో అర్థం లేదన్నారు. తెలంగాణను పోరాడి తెచ్చుకున్నామని అన్నారు. ఓటుకు నోటు చేసులో అడ్డంగా దొరికిపోయిన దొంగను పక్కన పెట్టుకుని రాహుల్ అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాహుల్ తెలంగాణపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని, బిజెపిలో పోటీ చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని మంత్రి పేర్కొన్నారు. రాహుల్ కుటుంబ పాలన అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో గాలి లేదు. విషయం లేక రాహుల్, రేవంత్ విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. అబద్ధాలు ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ధాన్యం కొన్నామని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కర్ణాటకలో ఐదు గంటల కరెంట్ కూడా



వస్తలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఇది కాంగ్రెస్ పరిస్థితిఇక్కడ వారి నమ్ముకుంటే మళ్లీ కరెంట్ కోతలు, కరెంట్ మోటర్ల మోతలు తప్పవని అన్నారు. మాట మీద ఉండే నాయకుడు కేసీఆర్ అని మన మేనిఫెస్టో ను, పథకాలను కాంగ్రెస్ కాపీ కొట్టింది. రైతుబంధు ఆలోచన సృష్టికర్త కేసీఆర్. కేసీఆర్ మళ్లీ గెలవాలి. మన తెలంగాణ అభివృద్ధిలో పరుగులు పెట్టాలి. కాంగ్రెస్ చేతిలో పెడితే తెలంగాణ ఆగమైపోతదనే విషయం గ్రహించాలని సూచించారు.

# హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌లో మార్పులు

- లాటరీలో దుర్వినియోగానికి ఇక అడ్డుకట్ట
- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అగ్రరాజ్యం




న్యూయార్క్,అక్టోబర్24 : హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌లో మార్పులు తెస్తామని అమెరికా ఇప్పటికే ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా సిద్ధమవుతున్నాయి. త్వరలో ప్రభుత్వం వీటిన ప్రజాభిప్రాయ సేకరణ కోసం జనబాహుళ్యం ముందుకు తేనుంది. ఇందులో భాగంగా ఇకనుంచి పలు చోట్లనుంచి లాటరీ వేయకుండా నిరోధించనున్నారు. రాబోయే మార్పులు ఏమిటనే అంశంలో అగ్రరాజ్యం ఇప్పటికే కొంత స్పష్టత నిచ్చింది. దరఖాస్తు దారులకు సమన్యాయం జరిగేలా, దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేలా ప్రతిపాదనలు రూపొందించామని తెలిపింది. దీంతో, ఈ మార్పులతో భవిష్యత్తు పరిణామాలు ఎలా ఉంటాయన్న ఉత్కంఠ విదేశీ విద్యార్థుల్లో, ముఖ్యంగా భారతీయుల్లో నెలకొంది. ఈ విషయమై అమెరికా ఎన్నారైలు పలు కీలక వివరాలను వెల్లడించారు. తాజా ప్రతిపాదనలు అమల్లోకి వస్తే ఉద్యోగులు ఇప్పటిలా వీసా కోసం పలు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉండదు. దీంతో,అందరికీ న్యాయం జరుగుతుంది. అంతేకాకుండా కంపెనీ యజమానులు కూడా తమ సంస్థ తరపున కొన్ని మినహాయింపులకు లోబడి వీసాకు దరఖాస్తు చేసుకోగలిగేలా అగ్రరాజ్యం నిబంధనలను సడలిస్తుంది. ఫలితంగా అనేక మంది హెచ్-1బీ వీసా ద్వారా అమెరికాలో తమ సంస్థలను అభివృద్ధి చేసుకునే అవకాశం దక్కుతుంది. తాజా ప్రతిపాదనల కారణంగా కంపెనీలు ఇకపై బహుళ దరఖాస్తులు సమర్పించి లాటరీ వ్యవస్థను తమకు అనుకూలంగా మార్చుకోలేవని అక్కడి వారు చెబుతున్నారు. అభ్యర్థి తరఫున హెచ్-1బీ వీసా దరఖాస్తు చేసుకున్న సంస్థపై తనిఖీల అధికారాలు కల్పించే ప్రతిపాదనలను కూడా అమెరికా పరిశీలిస్తోంది. హెచ్-1బీ వీసా ఉద్యోగుల అవసరం నిజంగానే ఉందా లేక వ్యవస్థను దుర్వినియోగ పరిచేయ ప్రయత్నాలు జరుతున్నా యా అని తెలుసుకునేందుకు అధికారులు స్వయంగా కంపెనీల్లో తనిఖీలు నిర్వహించవచ్చు. అయితే, ఈ ప్రతిపాదనలు అన్నీ ప్రస్తుతం ప్రాథమిక పరిశీలన దశలోనే ఉన్నాయని అక్కడి వారు చెబుతున్నారు. అంతేకాకుండా ఏటా జారీ అయ్యే హెచ్-1బీ వీసాల సంఖ్యలో ఎలాంటి మార్పు ఉండదని చెబుతున్నారు. ఈ మార్పుల ముసాయిదా త్వరలో ప్రజల ముందుకు రానుంది. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం అమెరికా తుది మార్పులను ఖరారు చేస్తుంది.

prajamantalau daily pages (25-10)_times of varha main (13-2).qxd 10/24/2023 10:29 PM Page 4



## జగిత్యాల టిడిపి టిక్కెట్టుకై కొండయ్య దరఖాస్తు




**జగిత్యాల అక్టోబర్ 24 (ప్రజామంటలు):** జగిత్యాల అసెంబ్లీ స్థానంలో టిడిపి అభ్యర్థిగా తన కు టిక్కెట్టు కేటాయించాలని టిడిపి జిల్లా నాయకులు, యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కొండయ్య యాదవ్ మంగళవారం దరఖాస్తు చేసుకున్నారు. హైద్రాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు వెళ్లిన కొండయ్య యాదవ్ తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కార్యాలయ సిబ్బంది సమద్ భాషాకు తన దరఖాస్తును అందజేశారు. జగిత్యాల జిల్లాలో యాదవ సామాజిక వర్గము మెజారిటీ ఎక్కువగా ఉందని అందులోనూ జగిత్యాల నియోజక వర్గంలోను బలంగా ఉందన్నారు. దీనికితోడు స్థిరమైన టిడిపి ఓటు బ్యాంక్ కూడా జగిత్యాలలో పోటీ చేసే టిడిపి అభ్యర్థికి లాభం చేస్తుందన్నారు. తన దరఖాస్తును పరిశీలించి తనకు అవకాశం కల్పించాలని కొండయ్య యాదవ్ కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గొట్టే ప్రభుదాస్



**జమ్మికుంట అక్టోబర్ 24 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గొట్టే ప్రభుదాస్ ని నియామకం చేయడం జరిగింది. (జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న స్వగృహంలో ) హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బల్మూర్ వెంకట్ సూచన మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ నగరిగారి ప్రీతం నియామకం జరిపినారు. జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభుదాస్ మాట్లాడుతూ.... నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవి నియామకం జరిపినందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నగరిగారి ప్రితమ్ కు, సహకరించిన రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బల్మూర్ వెంకట్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, అలాగే కరీంనగర్ జిల్లా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ మరియు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న లకు నాయొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో జమ్మికుంట పట్టణంలోని 30 వార్డుల లో కమిటీలు వేసి శ్రీమతి సోనియా గాంధీ అభయ హస్తం ద్వారా ఆరు గ్యారెంటీలను ప్రతి గడపగడపకు తీసుకువెళ్తానని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, వార్డు అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర గారు, రొమాల రాజకుమార్ గారు, జియావుల్ అలీ, చిలువేరి రాజమౌళి, గుల్లి సమ్మయ్య, గుర్రం ప్రవీణ్, మైస సురేష్ ,పందిళ్ళ శంకర్, దొడ్డ నవీన్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు మురళి, లింగంపల్లి లింగారావు, మొలుగూరి సమ్మయ్య ,జక్కే లక్ష్మయ్య, ఆకినపల్లి మహేందర్, పంజాల మొగిలి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ సాయి నగర్ లో బొమ్మలతో బతుకమ్మను అలంకరించిన 'అడిచెర్ల లక్ష్మీప్రసన్న శ్రీనివాస్'. గత సంవత్సరం జాతీయ పక్షి నెమలితో బతుకమ్మను అలంకరించి వార్తల్లో కెక్కారు.



# మండల వ్యాప్తంగా దసరా వేడుకలు..

## శమీ, వాహన, ఆయుధ పూజలు





**చిగురుమామిడి అక్టోబర్ 24 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల వ్యాప్తంగా విజయదశమి వేడుకలను గ్రామంలోని ప్రజలు సోమవారం ఉదయం నుండి మంగళవారం సాయంత్రం వరకు ఘనంగా జరుపుకున్నారు. దసరా పండుగను పురస్కరించుకొని మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాలలో ఘనంగా దసరా వేడుకలను నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై బండి రాజేష్ ఆధ్వర్యంలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. అలాగే ఇందుర్తి గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కు పెద్ద ఎత్తున గ్రామస్తులు డప్పు చప్పుల మధ్య తరలి వెళ్లారు. ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు ఊరికి పోలిగం పోసిన కేతిరెడ్డి వంశస్థులు దుర్గామాత కంకణాదరణలో భక్తులు పాల్గొనిగా అర్చకులు గుజ్జ రాజన్న శర్మ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అందే స్వరూప స్వామి కంకణాదరణ భక్తులు కేతిరెడ్డి బాల్రెడ్డి లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి తదితరులు వేదమంత్రోచరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి శమీ పూజ లు చేశారు. అనంతరం అక్కడి నుండి డప్పు చప్పుల మధ్య ర్యాలీగా బయలుదేరి గ్రామంలో చావడి వద్ద గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొని శమీ పూజ నిర్వహించారు. అనంతరం దసరా శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకున్నారు. అనంతరం శుభసూచకంగా భావించే పాల పిట్ట ను దర్శనం చేసుకున్నారు. సంప్రదాయ పద్ధతిలో పండితులు గుజ్జు రాజన్న శర్మ కిరణ్ శర్మ దుర్గామాత మండపాలతో పాటు ఆలయాల్లో వాహన పూజలు నిర్వహించారు. అనంతరం చావడి వద్ద తాడి చెట్ల వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు అందే స్వరూప స్వామి, ఎంపీటీసీ అందే స్వప్న చిన్న స్వామి, ఉప సర్పంచ్ తోట సతీష్, వార్డు సభ్యులు చెలుపురి విష్ణుమాచారి, డాక్టర్ శీను సిరాజ్, అందే పుల్లయ్య రైతుబంధు అధ్యక్షులు చింతపుల అంజయ్య, మాజీ సర్పంచులు పులి విర్రవ్వ, పుల్లూరి రాజు, రైతు సంఘం మండల కన్వీనర్ కాంతాల శ్రీనివాస్ రెడ్డి, దుర్గామాత ఉత్సవ కమిటీల అధ్యక్షులు కూన సంతోష్, అందే సారయ్య, మాజీ ఉపసర్పంచ్ చింతపూల నరేందర్, కేతిరెడ్డి మోహన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు మహిళలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మండలంలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహించారు.

## ఉద్యోగులకు, పెన్షనర్లకు 185 నెలల డిఏ బకాయిలు పెండింగ్

### హరి ఆశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా



**జగిత్యాల అక్టోబర్ 24 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రం లోని ఉద్యోగులకు, పెన్షనర్లకు 185 నెలల డి.ఏ. బకాయిలు పెండింగులో ఉన్నాయని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపి వారి దృష్టికి తెచ్చి మంజూరు చేయాలని కోరామన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టాస్కా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ బకాయల్లో కరోనా సాకుతో 54 నెలలు అరియర్స్ జనవరి 2020, జులై -2020, జనవరి -2021 మాఫీ చేసారు.

1. జులై 2018 డి.ఏ. 30నెలలు (జులై2018 నుండి డిసెంబర్ -2020)
2. జనవరి 2019 డి.ఏ. 31నెలలు ( జనవరి2019 నుండి జులై 2021)
3. జులై 2019 డి.ఏ. 30 నెలలు ( జులై 2019 నుండి డిసెంబర్ 2021)
4. జనవరి 2020 డి.ఏ. 24 నెలలు ( 2020 డిసెంబర్ నుండి 2021)
5. జులై 2020 డి.ఏ. 18 నెలలు ( జులై 2020 నుండి డిసెంబర్ 2021)
6. జనవరి 2021 డి.ఏ. 12 నెలలు ( జనవరి 2021 నుండి డిసెంబర్2021)
7. జులై 2021 డి.ఏ. 6 నెలలు (జులై2021 నుండిడిసెంబర్ 2021)
8. జనవరి 2022 డి.ఏ. 18 నెలలు ( జనవరి2022 నుండి జులై 2023)
9. జులై 2022 డి.ఏ. 16 నెలలు (జులై 2022 నుండి అక్టోబర్ 2023)

185 నెలల డి.ఏ. బకాయిలు అంటే ఒక్కో ఉద్యోగికి, పెన్షనర్ కు సగటున 2 లక్షలకు పైగా నష్టం కలిగిందని మంజూరు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని తమ రాష్ట్ర అసోసియేషన్ కోరిందన్నారు.

## చిగురుమామిడిలో పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని గురువులకు ఘన సన్మానం

### ఒకే వేదికపై 21 ఏండ్లకు 50 మంది పూర్వ విద్యార్థుల కలయిక



**చిగురుమామిడి అక్టోబర్ 24 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002వ పదో తరగతికి చెందిన దాదాపు 50మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై మంగళవారం కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు, గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించు కున్నారు. కుటుంబ సమస్యలు, ఉద్యోగాలు, బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది. నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించు కొని శాలువాలు కప్పి మెమొంటో లు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. కేక్ కట్ చేసిన అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు.

# కాంగ్రెస్ హయాంలోనే మహిళలకు న్యాయం

### డా. కోట నీలిమ విజయం తథ్యం

### మాజీ ఎంపీ మల్లు రవి

**సనత్ నగర్ అక్టోబర్ 24 (ప్రజామంటలు):** విజయదశమి సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంగళవారం నియోజకవర్గ పరిధిలోని పలు ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామ్ గోపాల్ పేట్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం, పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పండితులు పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రామ్ గోపాల్ పేటలో ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టు పెట్టి పసుపు కుంకుమ అందించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీ మల్లు రవి ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో డాక్టర్ కోట నీలిమ విజయం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు. మహిళా సమస్యలను ఎంతో అర్థం చేసుకోగలరని తెలిపారు. మహిళ అభివృద్ధి సాధ్యం కావాలంటే డాక్టర్ కోట



నీలిమను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీలో మహిళల కు తగిన ప్రాధాన్యత లభిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్, సీనియర్ నాయకు లు శీలం ప్రభాకర్, ఉష, సురేష్, సోహెల్, నూర్, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో పుణ్యతిథి

### ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల అక్టోబర్ 24 (ప్రజామంటలు):** నియోజకవర్గకేంద్రం కోరుట్ల పట్టణంలో సాయిరామ నది తీరంలో గల సాయిబాబా ఆలయం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా పుణ్యతిథి సందర్భంగా నిర్వహించిన పూజలలో పాల్గొన్న అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా ఆశీస్సులు అందించాలని సాయిబాబా ను కోరుకున్నట్లు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. కృష్ణారావు. వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతమ్ రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు నయీమ్, ఎంబేరి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



జగిత్యాల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ దేవాలయంలో జరిగిన శ్రీ గాయత్రి దుర్గా దేవి నవరాత్రోత్సవాలు' ముగింపులో పాల్గొని మహిసాసురమర్ధిని కార్యక్రమంలో పాల్గొన్న సంఘ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తాటిపాముల వినోద్ కుమార్, సహాయ కార్యదర్శి బోగ రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ వైస్ ప్రెసిడెంట్ సిరపురపు రాజలింగం, బోగ జిఆర్, భవానీలు, భక్తులు తదితరులు.

## ఘనంగా దసరా వేడుకలు మండల కేంద్రంలో దుర్గామాత శోభాయాత్ర





**గొల్లపల్లి అక్టోబర్ 24 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలో దసరా వేడుకలను ప్రజలు సోమ వారం ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జంబి గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం డప్పుచప్పుళ్ళ నడుమ జమ్మి చెట్టు వద్దకు ఊరేగింపుగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జమ్మిచెట్టుకు శమీ పూజ చేసి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టు ఆకులను తెంపి తమ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, పెద్దలకు, శ్రేయోభిలాషులకు జమ్మి ఆకులను ఇచ్చికొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. ముగిసిన దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు దసరా పర్వదినంను పురస్కరించుకొని గత తొమ్మిది రోజులుగా భవాని భక్తులచే ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గామాత సోమవారం దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా చివరి రోజు భవాని మాత దుర్గామాత అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో దుర్గమాత ఉత్సవమూర్తులను ప్రత్యేకించిన వాహనాలపై ఉంచి పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. చిన్నారులు, యువతుల, కోలాటాలు భవాని దీక్ష పరుల దుర్గామాత సంకీర్తనలతో గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సమీపంలోని చెరువుల్లో దుర్గ మాత ఉత్సవమూర్తులను ఘనంగా నిమర్జనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, భవాని మాత భక్తులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మోత్కులపల్లిలో ఘనంగా దసరా వేడుకలు



**హుస్నాబాద్ అక్టోబర్ 24 (ప్రజామంటలు):** దసరా పండుగను పురస్కరించుకొని మోత్కులపల్లి గ్రామంలోని బొడ్రాయి వద్ద గ్రామ పెద్దలు గొర్ల అయిలయ్య, గుండవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బొడ్రాయి వద్ద ఆనవాయితీగా వస్తున్న దసరా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. డప్పుచప్పులతో ర్యాలీగా బయలుదేరి గ్రామంలోనీ పాఠశాలలో శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మి పత్రిని ఒకరినొకరు ఇచ్చి పుచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో



స్థానిక ఎంపీటిసి వేముల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గొర్ల కుమారస్వామి, ఉపసర్పంచ్ మడక రవికుమార్, వార్డు సభ్యులు, వివిధ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

prajamantalau daily pages (25-10)_times of varha main (13-2).qxd 10/24/2023 10:29 PM Page 5



# దేశం దాటినా... సంప్రదాయాలు పదిలం..

## జర్మనీలో ఘనంగా తెలంగాణ వాసుల బతుకమ్మ వేడుకలు

### తమ మూలాలను మరువని మహిళలు





**సికింద్రాబాద్ అక్టోబర్ 24 (ప్రజామంటలు):** విదేశాల్లో స్థిరపడ్డ మన తెలంగాణ వాసులు తమ మూలాలను మరవడం లేదు. మన సంస్కృతి, సంప్రదాయాలను తుచ తప్పకుండా ఆచరిస్తూ, ఏడాదిలో వచ్చే పండుగలన్నింటిని తాము స్థిరపడ్డ విదేశాల్లో క్రమం తప్పకుండా జరుపుకుంటున్నారు. జర్మనీలో స్థిరపడ్డ సికింద్రాబాద్ కు చెందిన ప్రవాస భారతీయులు బతుకమ్మ వేడుకలను జర్మనీలోని వాల్డోర్ఫ్ డెల్హిమ్ సిటీలో ఘనంగా నిర్వహించారు. వివిద రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలతో సంప్రదాయ దస్తులు ధరించిన మహిళలు తమ అపార్ట్ మెంట్ ల ముందు బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. తాము గత 15 ఏండ్లుగా ఇలాగే క్రమం తప్పకుండా జర్మనీలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఘనంగా షిరిడీ సాయిబాబా పుణ్యతిథి





**కోరుట్ల అక్టోబర్ 24 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అపర షిరిడీ గా పేరు గాంచిన కోరుట్ల సాయి బాబా ఆలయంలో పుణ్య తిథి వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు నారంభట్ల రమేష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6-00గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. పుణ్యహవాచనం, నవగ్రహ పూజ, సర్వతో భద్ర మండల ఆవాహనతో వేదపండితులు కిరణ్ శర్మ, సీతారాములు శర్మ మంత్రోచ్చారణలతో మూల విరాట్టుకు ఫల, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు దంపతులు మరియు ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజలందరికి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు ఈ విజయ దశమి అందరికి శుభాలు చేకూర్చాలని సాయిబాబా కరుణ కటాక్షాలు ఎల్లవేళల నియోజకవర్గ ప్రజల మీద ఉండి వారు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, ఆలయ అధ్యక్షులు చిద్రాల భూమయ్య, కమీటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



జగిత్యాల పట్టణ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో సాయి బాబా కు పాలాభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ బాలే లత శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, భరతనాట్యం వేడుకలు

### రావణాసుర దహనం



**సైదాపూర్ అక్టోబర్ 24 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలం వెన్కేపల్లి గ్రామంలో సోమవారం బతుకమ్మ బండ వద్ద గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ఆధ్యక్షుడు కొండ గణేష్ అధ్వర్యంలో రావణుడిని దహన వేడుకలు చేసి మరియు మన మన భారత దేశ సంస్కృతి సాంప్రదాయమైన భరతనాట్యం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఐ ఆరోగ్యం, ఉప సర్పంచ్ కొత్త మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి జక్కి తిరుమల, వార్డు సభ్యులు దుంపేటి అంజనేయులు, ఈరాల శ్రీనివాస్, గడ్డం శేఖర్, పల్లెమీది కుమార స్వామి, కనుకుంట్ల రమ రాజు, కొత్త లక్ష్మీ, మునిపాల సమత, సుంక ఉమ అంజనేయులు, కారోబార్ గడ్డం రమేష్, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నీ డీ.జె. పాటలకు కోలాటలు వేసారు. గ్రామ ప్రజల, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

### ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

### జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు



**జగిత్యాల అక్టోబర్ 24 (ప్రజామంటలు):** విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ ఆకాంక్షించారు. విజయ దశమి జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్డు రిజర్వ్ విభాగంలో జిల్లా ఎస్పీ ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీలో ప్రభాకర రావు, భీమ్ రావ్, డిఎస్పీలు వెంకట స్వామీ, రవీంద్ర కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు జానీ మియా, రామకృష్ణ, వేణు, టౌన్ ఇన్స్పెక్టర్ నటేశ్, ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, ఆర్ ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**జగిత్యాల పద్మశాలి సేవా సంఘం వారు నవరాత్రోత్సవాలో ఏర్పాటు చేసిన శ్రీ గాయత్రి దుర్గా దేవి లక్కీడ్రా లో టి.వి.ఎస్. జూపిటర్ ను గెలుచుకున్న నంబర్ 4487. అదృష్టవంతుడు 'గోవిందు నిశాంత్', సిరిసిల్ల (తల్లిదండ్రులు: గోవిందు వినయ్ -వేదశ్రీ, సెల్ నం. 9866698869)**

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పై విచారణ జరిపించడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెనుకంజ వేస్తుంది

### నియోజవర్గం నుండి ప్రాజెక్ట్ సందర్శనకు రైతులు, మేధావులు, పాత్రికేయులను తీసుకుపోతా : మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ అక్టోబర్ 24 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించామని ప్రచారం చేసుకుంటున్నా కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలను స్వయంగా పరిశీలించడానికి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గంలోని రైతులు, మేధావులు, పాత్రికేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులను తీసుకొని మండలానికి ఒక వాహనం చొప్పున రేపు బుధవారం కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు తీసుకు వెళ్తున్నట్లు కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నియోజకవర్గాలకు చెందిన శాసనసభ్యులు అనేకమంది విందు వినోదాల కోసం ప్రజలను కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు తీసుకువెళ్లారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క వైఫల్యాలను, ప్రాజెక్టు నైపుణ్య లోపం, నాణ్యత లోపం, ప్రజాధనం వృధా అయినట్లు స్పష్టంగా కనబడుతున్న దృశ్యాన్ని చూపించడానికి తీసుకువెళు
_న్నామన్నారు. దీనిపై విచారణ జరిపించడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెనుకంజ వేస్తుందని ఆరోపించారు. రేపు ఉదయం బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని మేధావులు, యువకులు, రైతులు, పాత్రికేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాల సందర్శనకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## సిటీలో ఘనంగా దసరా వేడుకలు



**సికింద్రాబాద్ అక్టోబర్ 24 (ప్రజామంటలు):** సిటీలో దసరా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. విజయదశమి పండుగ ను పురస్కరించుకొని గత తొమ్మిది రోజుల నుంచి విశేష పూజలు అందుకున్న దుర్గామత అమ్మవారిని శాస్త్రోక్తంగా మంగళవారం నిమజ్జనం చేశారు. అమ్మవారి మండపాల వద్ద భక్తుల రద్దీతో సందడి కనిపించింది. నిజాంపేట సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి సన్నిధానాన్ని మంగళవారం భక్తులు సందర్శించుకుని పూజలు చేశారు. ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు, వైష్ణవి, తదితరులు శ్రీరాజరాజేశ్వరీ అవతారంలో ఉన్న దుర్గామాత అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

# హుజూర్‌నగర్‌లో 50వేల మెజార్టీతో గెలుస్తా



## ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానం

**సూర్యాపేట,అక్టోబర్24 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నుంచి 50వేల మెజార్టీతో గెలుస్తానని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 50వేల మెజార్టీకి ఒక్క ఓటు తగ్గినా రాజకీయాల నుంచి వైదొలుగుతానని చెప్పారు. ఉత్తమ్ సమక్షంలో పలువురు బిఆర్ఎస్ నేతలు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడారు. కాంగ్రెస్‌లోకి వచ్చే వారికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. సమన్వయంతో పని చేసి కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. మరోవైపు మునగాల ఎంపీపీ ఎలక కవిత నరేందర్‌రెడ్డి, జడ్పీటీసీ నల్లపాటి ప్రమిలాశ్రీనివాస్ కాం గ్రెస్ గూటికి చేరారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివా రం ఉదయం ఎంపీ ఉత్తమ్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు తో కలిసి జడ్పీటీసీ నల్లపాటి ప్రమిలాశ్రీనివాస్ ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. కాంగ్రెస్ కుటుంబాలుగా ఉండి అనుకోని పరిణామాలతో బీఆర్ఎస్‌తో కలిశారని, ఇప్పు డు బీఆర్ఎస్‌ను ఓడించాలంటే సొంత గూటికి చేరక తప్పదని చందర్‌రావు అన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన తాను కూడా కాం గ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు. మునగాల నుంచి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పుల యుగందర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ దేవినిని కొరివీభద్ర రావు, బీఎస్పీ మండల అధ్యక్షుడు పంది జానీ, ఎస్సీ కాలనికీ చెందిన 40 మంది కాంగ్రె?సలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి కండువా కప్పి ఆహ్వానించారు. మోతె ఎంపీపీ ముప్పాని ఆశ శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, రైతు సమన్వయ మండల కన్వీనర్ మైనంపాటి గుర్వారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నూకల మధుసూదన్‌రెడ్డి తో పాటుతుమ్మగూడెం వార్డు మెంబర్లు, హుస్సేనాబాద బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు, సిరికొండ, మోతె గ్రామాలకు చెంది న వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కోదాడలో నిర్వహించిన సమావేశంలో నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

prajamantalau daily pages (25-10)_times of varha main (13-2).qxd 10/24/2023 10:29 PM Page 6



# అసంఘటిత రంగ కార్మికుల శ్రేయస్సు

## సమగ్ర చట్టంతోనే వారికి న్యాయం

## సమస్యలపై చర్చించేందుకు 27 సదస్సు

**నెల్లూరు,అక్టోబర్24** అసంఘటిత రంగ కార్మికుల శ్రేయస్సు కోసం సమగ్ర చట్టం తేవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసంఘటిత రంగం కార్మికుల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 27న రాష్ట్ర స్థాయి సదస్సును నగరం లోని జెట్టి శేషా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు పాల్గొంటారన్నారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు ,హమాలీలు, రోడ్డు మార్జిన్ కార్మికులు, ఆటో, మున్సిపల్ కార్మికులు ఇలా అనేక రంగాల కార్మికులు సమస్యల మీద ఈ సదస్సులో ప్రధానంగా చర్చ జరుగుతుంద న్నారు. కార్మికుల వేతనాలు , న్యాయంగా ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు సాధన కోసం నిర్వహించాల్సిన పోరా టాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సు మారు కోటి మంది అసంఘటి తరంగ కార్మికులు వివిధ రంగా ల్లో పని చేస్తున్నారని సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజరు కుమార్ తెలిపారు. జాతీయ ఉత్పత్తి జిడిపి లో 67 శాతం ఆదాయం ఆ కార్మికులు శ్రమ ద్వారా ప్రభుత్వానికి వస్తుందన్నారు. అటువంటి కార్మికులు తమ శేషజీవితాన్ని దయనీయంగా గడుపుతున్నా రని తెలిపారు. గత ఎన్నికల సమయంలో వైసిపి నేతలు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర శాసనం అసం ఘటిత కార్మికులు శ్రేయస్సు కోసం తీసుకొస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నా లు చేయలేదన్నారు. దేశంలో, రాష్ట్రం లో, జిల్లాలో అసంఘటిత రం గంలో పని చేస్తున్న కార్మికులు ఉత్పత్తిలో చాలా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు తెలిపారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు కార్మిక చట్టాలు అమలు కావడం లేదని సిపి ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు తెలిపారు. ప్రభుత్వం సమగ్ర చట్టాన్ని రూపొందించి అసంఘటిత రంగంలో కార్మికుల శ్రేయస్సుకు కషి చేయాల న్నారు. ఈ నేపథ్యంలో 27న నగరంలో జరిగే సదస్సుకు అ సంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# 31న కొల్లాపూర్‌లో పాలమూరు ప్రజాభేరి

## ప్రచారభేరీలో పాల్గొననున్న ప్రియాంక

## భారీగా ఏర్పాట్లపై కాంగ్రెస్ దృష్టి:మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,అక్టోబర్24:** ఒకవైపు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తూనే మరోవైపు ప్రచారాన్ని ఉధృతం చేయడంపై తెలంగాణ కాంగ్రెస్ దృష్టిసారించింది. ఇందుకు సంబంధించిన కీలకమైన భారీ బహిరంగ సభను పార్టీ ఖరారు చేసింది. అక్టోబర్ 31న కొల్లాపూర్‌లో 'పాలమూరు ప్రజాభేరి' బహిరంగ సభను నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. 31న సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ బహిరంగ సభలో ప్రియాంక గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు. ఆమె శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా కొల్లాపూర్ వెళ్తారు. కాగా నవంబర్ మొదటి వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ పర్యటన ఉంటుంది. రాహుల్, ప్రియాంక రెండవ విడత బస్సు యాత్రలో పాల్గొంటారు.

ఈ నెల 26, 27 తేదీలో ఆరు గ్యారంటీ పథకాలపై ఇన్‌చార్జ్ థాక్రే, రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర సీనియర్ నేతలు పర్యటించనున్నారు. రోజుకు రెండు నియోజకవర్గాల్లో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని, అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని అధికారంలోకి పార్టీ అధికారంలోకి వస్తుందని మహేష్ కుమార్ గౌడ్ దీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ నెల 28 నుంచి రెండవ విడత బస్సు యాత్ర ప్రారంభమవుతుందని, త్వరలోనే పూర్తిస్తాయి షెడ్యూల్ వస్తుందని ఆయన చెప్పారు. లక్ష కోట్లు తీసుకెళ్లి కాళేశ్వరంలో పెట్టారని, హరీష్ రావు, కేటీఆర్, కవిత దొంగల ముఠాగా ఏర్పడి రాష్టాన్ని దోచుకున్నారని ఆరోపించారు. బుధవారం కీలక సమావేశం ఉందని, అభ్యర్థుల ఎంపికపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. నిజామాబాద్ అర్బన్ టిక్కెట్ ఎవరికి కేటాయించాలనేది స్క్రీనింగ్ కమిటీ చూసుకుంటుందని ఆయన తెలిపారు. రెండవ విడతలో బలమైన అభ్యర్థులందరికీ టికెట్లు వస్తాయన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్ నగర్ స్థానాలు మైనారిటీలు అడుగుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు.

# ఆ వికెట్‌తో నాలో మరింత నమ్మకం పెరిగింది

## భారత సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ




వన్డే ప్రపంచకప్ 2023లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే భారత సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ చెలరేగాడు. పటిష్ట న్యూజిలాండ్‌పై ఏకంగా ఐదు వికెట్స్ (5/54) పడగొట్టి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. న్యూజిలాండ్ ఒకానొక దశలో 300కి పైగా పరుగులు చేసేలా కనిపించినా.. షమీ సంచలన స్పెల్ కారణంగా 273 పరుగులకే పరిమితమైంది. అద్భుత ప్రదర్శన చేసిన షమీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. అవార్డు తీసుకున్న అనంతరం షమీ మాట్లాడుతూ ఆనందం వ్యక్తం చేశాడు. 'తొలి బంతికే వికెట్ తీసిన తర్వాత నాలో మరింత నమ్మకం పెరిగింది. సహచరులు అద్భుతమైన ఆటతీరు ప్రదర్శిస్తున్నప్పుడు తప్పకుండా మనం అండగా నిలవాలి. జట్టుగా సమష్టిగా రాణిస్తే.. విజయం సాధించడం పెద్ద కష్టమేమీ కాదు. నేను బంతి అందుకున్న సమయంలో వికెట్లు తీయాల్సిన అవసరం ఉంది. మన జట్టు ఎప్పుడూ టాప్‌లో ఉండాలని కోరుకోవాలి. ఐదు వికెట్లు తీయడంతో పాటు భారత్ విజయం సాధించడం చాలా ఆనందంగా ఉంది' అని మహమ్మద్ షమీ తెలిపాడు. తాను వేసిన తొలి బంతికే విల్ యంగ్‌ను షమీ బౌల్డ్ చేశాడు. ప్రపంచకప్‌ల్లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన మహమ్మద్ షమీ.. 36 వికెట్లు పడగొట్టాడు. న్యూజిలాండ్‌పై ఐదు వికెట్స్ పడగొట్టడంతో స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే (31)ను షమీ అధిగమించాడు. ఇంకో 9 వికెట్లు తీస్తే షమీనే టాప్ భారత బౌలర్‌గా నిలుస్తాడు. షమీ కంటే ముందు మాజీలు జహీర్ ఖాన్ (44), జవగళ్ శ్రీనాథ్ (44) ఉన్నారు. ఇక వరుసగా ఐదు మ్యాచుల్లో గెలిచిన భారత్ పాయింట్ల పట్టికలో 10 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఇక న్యూజిలాండ్ నాలుగు విజయాలతో 8 పాయింట్లను ఖాతాలో వేసుకుని రెండో స్థానంలో ఉంది.

# ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకుంటాం




ఆఫ్ఘనిస్తాన్‌పై పాకిస్తాన్ ఘోర పరాజయం చవిచూసింది. 8 వికెట్ల తేడాతో విజయం సాధించి సంచలనం సృష్టించారు. అటు బౌలింగ్ లోనూ, బ్యాటింగ్ లోనూ ఆఫ్ఘాన్ ఆలౌరౌండ్ ప్రదర్శన చూపించింది. దీంతో సూపర్ విక్టరీని అందుకుంది. ఇదిలా ఉంటే.. తమ జట్టు ఓటమిపై కెప్టెన్ బాబర్ ఆజం స్పం దించారు. తాము అన్ని విభాగాల్లో విఫలమయ్యామని అందుకే ఓడిపోయామన్నాడు. ఆఫ్ఘాన్ ముందు భారీ లక్ష్యాన్ని ఉ ంచినప్పటికీ.. బౌలర్లు రాణించలేకపోయారన్నాడు. ముఖ్యంగా స్పిన్నర్లు విఫలమయ్యారని వివరించాడు. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయలేకపోవడం, ఫీల్డింగ్‌లో వైఫల్యాలు ఇవన్నీ తమ ఓటమికి దారితీశాయని పేర్కొన్నాడు. ఆఫ్ఘనిస్థాన్ ఆటగాళ్లు అద్భుత ఆటతీరుని కనబరిచారంటూ ప్రశంసించాడు. టోర్నీలో కీలక సమయంలో ఓడిపోవడం బాధగా అనిపిస్తోం దని చెప్పాడు. అయితే ఓటమిని గుణపాఠంగా తీసుకుంటామని బాబర్ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఇదిలా ఉ ంటే ప్రస్తుత వన్డే వరల్డ్ కప్ లో పాకిస్థాన్ తగిన ప్రదర్శన చూపించలేకపోతుంది. ఇప్పటికి ఆడిన 5మ్యాచ్ ల్లో కేవలం రెండింట్లో మాత్రం విజయం సాధించింది. తన స్థాయికి తగ్గట్టు రాణించలేకపోవడంతో ఘోర పరాభవాలను మూట గట్టుకుంటోంది. దీంతో వారి ఓటమిపై అటు స్వదేశంతోపాటు క్రికెట్ విశ్లేషకులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. ఇంత పేలవంగా ప్రదర్శన చేయడం ఏంటంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే సెమీస్ బరిలో పాకిస్తాన్ ఉండాలంటే.. అన్ని మ్యాచ్ ల్లోనూ తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# టీమిండియా మాజీ కెప్టెన్ బిషన్ సింగ్ బేడీ కన్నుమూత

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ బిషన్ సింగ్ బేడీ(77) కన్నుమూశారు. బిషన్ సింగ్ బేడీ టీమిండియాలో గొప్ప స్పిన్నర్. అతను 1946 25 సెప్టెంబర్ న పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో జన్మించారు. బిషన్ సింగ్ బేడీ 1966లో భారత్ తరపున టెస్టుల్లో అరంగేట్రం చేసి 13 ఏళ్లపాటు టీమిండియా మ్యాచ్ ల్లో విన్నర్‌గా నిరూపించుకున్నాడు. బిషన్ సింగ్.. 67 టెస్టు మ్యాచ్‌లు ఆడి 28.71 సగటుతో 266 వికెట్లు పడగొట్టాడు. భారత్ నుంచి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. బౌలింగ్‌తో పాటు బిషన్ సింగ్ బేడీకి నాయకత్వ సామర్థ్యం కూడా ఉంది. బిషన్ సింగ్ బేడీ 1976లో టీమిండియాకు కెప్టెన్‌గా నియమితులయ్యారు. అతను 1978 వరకు టీమిండియాకు నాయకత్వం వహించాడు. జట్టులో పోరాట పటిమను నింపి, క్రమశిక్షణకు సంబంధించి కొత్త బెంచ్‌మార్క్‌లను నెలకొల్పిన కెప్టెన్‌గా బిషన్ సింగ్ బేడీకి పేరుంది. కెప్టెన్‌గా బిషన్ సింగ్ బేడీ 1976లో సొంత గడ్డపై టెస్ట్ సిరీస్‌లో అప్పటి బలమైన జట్టు వెస్టిండీస్‌ను ఓడించాడు

# రెండో విడత జాబితాపై కాంగ్రెస్ దృష్టి

## నేడు సిఇసి భేటీలో జాబితాకు తుదిరూపు

## సీట్లపై ఆసక్తిగా చూస్తున్న కాంగ్రెస్ సీనియర్లు

**న్యూఢిల్లీ,అక్టోబర్24:** మలివిడత జాబితాపై కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కాంగ్రెస్ సీఈసీ సమావేశం కానుంది. ఈ సమావేశంలో రెండో విడత అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేయనుంది. తొలి విడతలో 55 మంది అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. రెండో జాబితాలో ఎంత మంది పేర్లను ప్రకటిస్తుందో వేచి చూడాలి. ఇక నాలుగు సీట్లను వామపక్షాలకు కాంగ్రెస్ కేటాయించింది. మరో 60 సీట్లలో అభ్యర్థులను కాంగ్రెస్ సీఈసీ ఖరారు చేయనుంది. ఇదిలా ఉంటే తొలి జాబితాలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలకు ప్రాధాన్యం లభించింది. మొత్తం 12 సీట్లు వారికి దక్కాయి. మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు రోహిత్‌రావు, నిర్మల్ నియోజకవర్గానికి చెందిన కూచాడి శ్రీహరిరావు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవలి కాలంలో కాంగ్రెస్‌లో చేరారు. వెలమ సామాజిక వర్గానికి చెందిన ఈ నలుగురికీ సీట్లు దక్కాయి. ఇటీవల కాంగ్రెస్ కండువా కప్పుకొన్న వినయ్ కుమార్ రెడ్డి, సునీల్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూసుకుళ్ల రాజేష్‌రెడ్డి, సరిత, ఎ చంద్రశేఖర్, వేముల వీరేశం, కోట నీలిమలకు కూడా అభ్యర్థిత్వం లభించింది. ఇక తొలి జాబితాలో సీనియర్లకు మొండిచెయి ఎదురైంది. తొలి జాబితాలో సీటు దక్కని వారిలో సీనియర్ నేతలు మధుయాష్కీ, షబ్బీర్ అలీ, మహేష్‌కుమార్‌గౌడ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. వీరిలో కొందరు తమకు సీటు దక్కుతుందా లేదా అన్న ఆందోళనలోనూ ఉన్నారు. తొలి జాబితాలో వివాదరహిత అభ్యర్థులే అధికంగా ఉ న్నారు. తుది జాబితా కూర్పు మాత్రం స్క్రీనింగ్ కమిటీకి సవాలే అంటున్నారు. ఇటు బీసీలు, అటు వివిధ సామాజిక వర్గాల వారు సీట్లలో తమ వాటా తేల్చాలని ఒత్తిడి తెస్తున్నారు. ఈ నేపథ్యంలో నిర్ణయం తీసుకోవడం కత్తి మీద సాము అయ్యేలా ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.


# లియో రికార్డులు.. 3 మూడు రోజుల్లో రూ. 30 కోట్లు

దసరా రిలీజ్‌లలో బీభత్సమైన హైప్‌తో రిలీజైన సినిమా లియో. రిలీజ్‌కు ముందు నుంచి ఈ సినిమాపై ఓ రేంజ్‌లో హైప్ వచ్చింది. మరీ ముఖ్యంగా ఈ సినిమా ఒఅజలో భాగంగా తెరకెక్కిందా లేదా అన్న క్యూరియాసిటీతోనే సగం జనాలు థియేటర్‌లకు వెళ్లారు. ఇక నిన్న భారీ అంచనాల మధ్య రిలీజైన లియో సినిమా అందరి అంచనాలను అందుకోవడంలో తడబడింది. ఖైదీ, విక్రమ్ సినిమాల రేంజ్‌లో ఉంటుందన్న ఆశతో థియేటర్‌లకు వెళ్లిన ప్రేక్షకులను లియో ఫుల్‌గా సాటీస్‌ఫై చేయలేకపోయింది. అయితే యాక్షన్ సీన్లు మాత్రం హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయని, లోకేష్ మార్క్ కొన్ని చోట్ల మాత్రం మిస్సయిందని పలువురు చెబుతున్నారు. అయితే టాక్ ఎలా ఉ న్న కలెక్షన్ ప్రవాహం మాత్రం ఆగడం లేదు. తొలిరోజుతో పోల్చితే కాస్త తగ్గాయి కానీ.. పర్వాలేదనిపించే కలెక్షన్‌లే వస్తున్నాయి. ఇక తెలుగులోనూ ఈ సినిమా జోరు మాములుగా లేదు. మూడు రోజుల్లోనే రూ.30 కోట్లు కొల్లగొట్టింది. పోటీగా భగవంత్ కేసరి, టైగర్ నాగేశ్వరరావు సినిమాలున్నా ఈ రేంజ్‌లో లియో కలెక్షన్‌లు సాధిస్తుందంటే విశేషం అనే చెప్పాలి. ఇక వరల్డ్ వైడ్‌గా ఇప్పటివరకు లియో సినిమా రూ.300 కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసింది. ఈ సినిమా జోరు చూస్తుంటే మరో రెండు, మూడు రోజుల్లో బ్రేక్ ఈవెన్ కంప్లీట్ చేసుకుని లాభాల పట్టనున్నట్లు కనిపిస్తుంది. అయితే ఈ సినిమాకొచ్చిన డివైడ్ టాక్ కలెక్షన్‌ల మీద ఏమైనా ప్రభావం చూపుతుందో చూడాలి మరి. త్రిష హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ స్వరాలు సమకూర్చాడు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు







**సికింద్రాబాద్ అక్టోబర్ 23 (ప్రజామంటలు):** సద్దుల బతుకమ్మ వేడుకలను బన్సీలాల్ పేట, పద్మారావునగర్, బౌద్ధనగర్ ప్రాంతాల్లో మహిళలు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. బతుకమ్మ పాటల డీజే సౌండ్, లైటింగ్ తో వేడుకలు శోభాయమానం సంతరించుకున్నాయి. చిన్నారులు కూడా బతుకమ్మ వేడుకల్లో హుషారుగా పాల్గొన్నారు. బతుకమ్మల నిమజ్జనం కోసం ఆయా ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వాటర్ పాండ్ లను ఏర్పాటు చేశారు.

# పోలీసుల తనిఖీలలో రూ.80,400 నగదు పట్టివేత




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 24 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదూర్ గ్రామ శివారులో ఎస్ఐ ఇబ్రహీంపట్నం ఉమా సాగర్ తమ సిబ్బందితో తనిఖీ చేస్తు ండగా ఒక టాటా గూడ్స్ వెహికల్ 80,400 రూపాయలు నగదును సరైన ధ్రువపత్రాలు లేనందువలన సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించడం జరిగినది.



కరీంనగర్, సాయినగర్ లో బతుకమ్మలతో నానమ్మ, అమ్మ లతో తపస్య , ఆన్యా



జగిత్యాల పట్టణంలో విజయదశమి సందర్భంగా ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి తో చిన్నారి అలిశెట్టి కాత్య.. వారు పాపను దీవించి, ఆశీర్వదించారు.



జగిత్యాల పట్టణంలో భారత్ రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ తరపున ప్రచారం నిర్వహిస్తున్న జగిత్యాల ఎంఐఎం అధ్యక్షులు యూనస్ నదీం, కౌన్సిలర్ రజియొద్దిన్, ఇలియాస్, జహూర్ ఖాన్ తదితరులు

## బాలయ్య సినిమా కాబట్టే.. మా మనసులో మాట చెప్పా

# రాహుల్ పోస్టుకు అనసూయ స్పందన





నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'భగవంత్ కేసరి' దసరా సీజన్లో హిట్ సినిమాగా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ఈ చిత్రంలో ఓ స్కూల్ వేదికపై బాలకృష్ణ చెప్పిన 'గుడ్ టచ్ .. బ్యాడ్ టచ్ సన్నివేశం ప్రేక్షకుల్ని, తల్లిబిడ్డల్ని విపరీతంగా ఆకట్టుకుంది. నెట్టింట కూడా ఈ టాపిక్ మీదే ఎక్కువ చర్చ జరుగుతోంది. "సినిమాలో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ డైలాగు ప్రేక్షకులను భావోద్వేగానికి గురి చేసింది. ఆ సన్నివేశం గురించి చిత్రబృందంపై నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. తాజాగా దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్ ఈ డైలాగ్‌పై తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టారు. దానికి హాట్ బ్యూటీ అనసూయ కూడా రిప్లై ఇచ్చి దర్శకుడు అనిల్ రావిపూడిని ట్యాగ్ చేసింది. "భగవంత్ కేసరి'లో అద్భుతమైన డైలాగ్‌లతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఇది బాలకృష్ణ చిత్రం కాబట్టి వారం రోజుల్లోనే ఆ సందేశం ప్రజల్లోకి వెళ్లింది. ఇతర మీడియాల ద్వారా అయితే 10 ఏళ్లు పట్టేది. మాస్ మసాలా సినిమాలోనూ ఇలాంటి గొప్ప సందేశాన్ని పెట్టినందుకు దర్శకుడు అనిల్ రావిపూడికి, చిత్రబృందానికి కృతజ్ఞతలు. అత్యంత ప్రభావవంతమైన పద్ధతిలో దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. శ్రీలీల, బాలయ్య పక్కపక్కనే ఉండి దుమ్ము లేపేశారు. ఆడ్డ బిడ్డల్ని సింహాల్లాగా తీర్చిదిద్దండి" అని రాహుల్ రవీంద్రన ట్వీట్‌లో పేర్కొన్నారు. రాహుల్ పోస్ట్‌కు అనసూయ స్పందిస్తూ "భగవంత్ కేసరి' గురించి ఇంతకంటే గొప్పగా ఎవరూ చెప్పలేరు. నా మనసులో ఉన్న మాటలనే మీరు చెప్పారు.

# గోల్డెన్ ఛాన్స్ కొట్టేసిన శుభశ్రీ



బిగ్ బాస్ తెలుగు 7 సీజన్7 నుంచి ఈమధ్యనే ఇంటి నుండి బయటకి పంపించేసి నటి శుభశ్రీ రాయగురు . ఈమె ఇంటి నుంచి బయ టకి వచ్చేస్తుంది అని ఎవరూ అనుకోలేదు, కానీ అనూహ్యంగా వచ్చేసింది. అయితే ఏమి, అంతా ఆమె మంచికే జరిగినట్టుగా వుంది. బయటకి వచ్చిన ఆమె మంచి గోల్డెన్ ఛాన్స్ కొట్టేసింది అనే చెప్పాలి. నాగార్జున ఈ షోకి వ్యాఖ్యాతగా వున్నారు. శుభశ్రీ సినిమా ఛాన్స్ వచ్చింది, ఇంతకీ అది ఎవరి పక్కన అంటే, సాక్షాత్తూ పవన్ కళ్యాణ్ పక్కన అదీ 'ఓజి' సినిమాలో చేస్తోంది. ఇది ఆమె సాంఘీక మాధ్యమం ద్వారా ప్రకటించింది. 'ఓజి' దర్శకుడు సుజీత్‌తో ఒక ఫోటో పెట్టి, 'ఓజి' పోస్టర్ కూడా షేర్ చేసి, తాను పవన్ కళ్యాణ్ పక్కన చేస్తోంది అని చెప్పింది. ఆమె పవన్ కళ్యాణ్ అభిమాని అని చెప్పింది, అలాంటిది అతని పక్కన నటించే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పుకొచ్చింది. అలాగే ఆ సినిమా ఛాయాగ్రహణం అందిస్తున్న రవి కే చంద్రన్‌తో కూడా ఒక ఫోటో షేర్ చేసింది. ఒరిస్సా కి చెందిన ఈమె బిగ్ బాస్ 7 తెలుగు సీజన్ లో ఇంట్లోకి వెళ్లడం, తెలుగు ప్రజలందరికీ పరిచయం అవటం జరిగింది. బిగ్ బాస్ ఇంట్లో ఆటలు కూడా బాగానే ఆడింది, కానీ హౌస్ లోంచి బయటకి వచ్చేసింది. ఇప్పుడు ఈ సినిమా చేస్తోంది.

# ఆ విషయాల గురించి నా భర్తతోనే మాట్లాడతా

## దీపికా పదుకోన్



పొదుపు, మదుపు.. విషయంలో నాకంటూ కచ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయని నా బ్యాంకు ఖాతాలోని ప్రతి రూపాయీ నా కష్టార్జితం. నా చెమట ఫలం. దాన్ని పాపాయిలా పెంచాలని ఆరాటపడతానని ప్రముఖ బాలీవుడ్ నటీ దీపికా పదుకోన్ పేర్కొన్నారు. సరిగ్గా నాలానే ఆలోచించే ఆంత్రప్రెన్యూర్స్ తారసపడితే.. ఆ స్టార్టప్‌లో సంతోషంగా పెట్టుబడి పెడతాను. ఇప్పటి వరకూ నా ఇన్వెస్ట్‌మెంట్స్ అన్నీ దేశీ కంపెనీల మీదే పెట్టాను. నేను నటిని కావచ్చు. కానీ జన్మతః క్రీడాకారిణిని. జీవితాన్ని ఆటలానే భావిస్తాను. ప్రపంచాన్ని మైదానంలా చూస్తాను. సినిమా బాగా ఆడిన ప్రతిసారీ కప్పు గెలుచుకున్న ఆనందం. ఓటమిని కూడా ఓ క్రీడాకారిణిగా హుందాగానే స్వీకరిస్తాను. ఆటమైదానం జీవితానికి సరిపడా పాఠాలు నేర్పుతుంది. ముఖ్యంగా క్రమశిక్షణ.. నా కంటే బాగా నటించేవాళ్లు చాలామందే ఉండవచ్చు. కానీ, డిసిప్లిన్‌లో ఎవరైనా నా తర్వాతే. నేను.. స్వతహాగా అంతర్ముఖురాలిని. నలుగురిలోకి వెళ్లాలంటే ముడుచుకుపోయే అతి సాధారణ అమ్మాయిని. ఎవరినైనా ఓ మాట అనాలంటే ఒకటికి పదిసార్లు ఆలోచిస్తాను. నా చుట్టూ ఓ రక్షణ వలయం నిర్మించుకుని బతికేస్తాను. ఆ గడి దాటి లోపలికి రావడం.. అందరికీ అసాధ్యం. ఒకరో ఇద్దరో నా వ్యక్తిగత ప్రపంచంలో ఉంటారు. వారసత్వంగా వచ్చిన విలువలు నాతోనే, నాలోనే ఉన్నాయి. నా ప్రతి నిర్ణయాన్ని అవి ప్రభావితం చేస్తాయి.సరిగ్గా పద్దెనిమిదేండ్ల వయసులో సూట్‌కేస్‌నిండా బట్టలతో, గుండెనిండా ఆత్మవిశ్వాసంతో ముంబైలో అడుగుపెట్టాను. మెట్రోలో, ఆటోలో తిరగడం చాలాసార్లు కష్టంగా అనిపించేది. సకాలంలో లొకేషన్‌కు చేరుకోవడం ఇబ్బంది అయ్యేది. మంచి కారు కొనడం, ఓ డ్రైవర్‌ను నియమించుకోవడం నా తక్షణ లక్ష్యంగా మారింది. ఆ తర్వాత సొంతింటి కల. ఓ మహారాష్ట్ర కుటుంబం నుంచి డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ కొన్నాను.

# అరుదైన కథతో ముందుకు వస్తున్న చిరు

## 'చిరంజీవి 156' పాటతో సెలబ్రేషన్స్ షురూ




మెగాస్టార్ చిరంజీవి (156) హీరోగా నటిస్తున్న 156వ చిత్రానికి సంబంధించి తాజా అప్‌డేట్ వచ్చింది. వశిష్ట మల్లిడి దర్శకత్వంలో యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మంగళవారం పాటల రికార్డింగ్‌తో మొదలు పెట్టారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ ఓ వీడియో విడుదల చేసి తెలిపింది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు కె.రాఘవేంద్రరావు క్లాప్ ఇచ్చారు. సురేఖ, వి.వి.వినాయక్ ఛోటా కె. నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కీరవాణి మాట్లాడుతూ "ఏ సినిమా అయినా రికార్డింగ్‌తో ప్రారంభించడం ఆనవాయితీ. ఆ విధానాన్ని పునరుద్ధిస్తూ సెలబ్రేషన్ సాంగ్‌తో పూజా కార్యక్రమాలు నిర్వహించి సినిమా పనులు మొదలుపెట్టాం. ఇందులో ఆరు పాటలుంటాయి. ఓ బలమైన కథను తన భుజ స్కంధాల మీద వేసుకున్నాడు దర్శకుడు" అని తెలిపారు. గేయ రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ "అరుదైన కథతో వస్తున్నందుకు ఆనందంగా ఉంది. మంచి పాటలతో ప్రేక్షకుల ముందుకొస్తాం" అని చెప్పారు. చిరంజీవికి ఇది 156వ చిత్రం కాగా, యు.వి సంస్థకు 14వ సినిమా. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని అత్యంత బడ్జెట్‌తో నిర్మించనున్నారు, ఇప్పటి వరకు మెగాస్టార్ చిరంజీవికి హై బడ్జెట్ మూవీ ఇది. ఛోటా కె నాయుడు ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్. ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, సుస్మిత కొణిదెల కాస్ట్యూమ్ డిజైనర్. కీరవాణి సంగీత దర్శకుడిగా పని చేస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందించగా, కోటగిరి వెంకటేశ్వరరావు, సంతోష్ కామిరెడ్డి ఎడిటర్లుగా పనిచేస్తున్నారు.

## ఆమె కట్టుకున్న చీర రేటు చూస్తే

# షాకవ్వాల్సిందే..!



ఊర్వశి రౌతేలా ఇప్పుడు టాలీవుడ్ లో స్పెషల్ సాంగ్స్ చేసే నటిగా బాగా పేరు తెచ్చుకుంది. 'వాల్తేరు వీరయ్య'లో చిరంజీవి పక్కన 'బాస్ పార్టీ' డాన్సులు చేస్తూ అలరించింది. అలాగే యువ కథానాయకుడు అఖిల్ అక్కినేనితో 'ఏజెంట్' చంణవనిబి సినిమాలో కూడా ఒక స్పెష ల్ సాంగ్ లో నటించింది. ఆ తరువాత 'బ్రో' సినిమాలో పవన్ కళ్యాణ్ పక్కన, 'స్కంద' చూనిజీనిటజీ సినిమాలో రామ్ పోతినేనితో డాన్సులు చేసి ఊర్వశి తాను ఇలాంటి సాంగ్స్ కి స్పెషలిస్ట్ అనిపించుకుంది. ఊర్వశి ఈమధ్య వార్తల్లో కూడా వుంది. అహమ్మదాబాదులో జరిగిన ఇండియా, పాకిస్తాన్ క్రికెట్ జట్ల మధ్య జరిగిన వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ లో ఎంతో విలువైన, ఖరీదైన తన బంగారు ఫోనును పోగొట్టుకుంది. అదెవరికో దొరికింది కానీ ఇంకా అది ఊర్వశి చేతికి వచ్చిందో లేదో తెలియదు. బాలీవుడ్ సుందరి ఈ వార్తని ఆమె సాంఘీక మాధ్యమంలో పెట్టడం తరువాయి, అది వెంటనే వైరల్ అయిన సంగతి కూడా తెలిసిందే. ఇదిలా ఉండగా, ఊర్వశి రౌతేలా ఏది చేసిన అది వైరల్ అవుతూ ఉంటుంది. ఆమె ఒక అవుట్ ఫిట్ వేసుకున్నా, అది ఎక్కడ కొనింది, ఎవరు డిజైన్ చేశారు, దాని విలువ ఎంత ఇలాంటి వార్తలతో వైరల్ అవుతూ ఉంటుంది. అలాగే తన అవుట్ ఫైట్స్ తో ఫ్యాషన్ ప్రపంచాన్ని కూడా ఆశ్చర్యపరుస్తూ ఉంటుంది. ఈ దసరా నవరాత్రి పండగ సందర్భంగా ఆమె భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయానికి నిజమైన స్వరూపమైన చోళీ ఘఘ్రా రూపాన్ని అలంకరించింది. అన్నూ క్రియేషన్‌చే డిజైన్ చెయ్యబడిన ఆ అవుట్ ఫిట్, అలాగే ఆమె ధరించే ఆభరణాలు ఊర్వశి కి మరింత అందాన్ని ఇచ్చాయి. ఇంతకీ ఆమె వేసుకునే ఆ డ్రెస్ ఖరీదు ఎంతో తెలుసా, రూ. 5 లక్షలు, అవును అక్షరాలా అయిదు లక్షల రూపాయలు.

# సగం లక్ష్యమే పూర్తయింది

## టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ




వన్డే ప్రపంచకప్ 2023లో తమ లక్ష్యం సగం మాత్రమే పూర్తయిందని, అసలు సమరం (సెమీస్, ఫైనల్) ముందుంది అని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. మొహ్మద్ షమీతో పాటు ఇతర బౌలర్లు న్యూజిలాండ్‌ను అద్భుతంగా కట్టడి చేశారన్నాడు. విరాట్ కోహ్లీ నుంచి ఇలాంటి ఇన్నింగ్స్‌లు గతంలోనూ ఎన్నో వచ్చాయని రోహిత్ కొనియాడాడు. ప్రపంచకప్ టోర్నీల్లో న్యూజిలాండ్‌పై భారత్ విజయం సాధించడం ఆనందంగా ఉందని తెలిపాడు. ఆదివారం ధర్మశాలలో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను రోహిత్ సేన ఓడించింది. భారత్ విజయంలో షమీ, కోహ్లీ, జడేజాలు కీలక పాత్ర పోషించారు. మ్యాచ్ అనంతరం రోహిత్ శర్మ మాట్లాడుతూ 'ఈ విజయం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. టోర్నీలో ఒక్కో మ్యాచ్ గెలుచుకుంటూ వెళుతున్నాం. ప్రపంచకప్ విజయంలో మా లక్ష్యం ఇంకా సగమే పూర్తయింది. జట్టును సమతూకంగా ఉంచడం కీలకం. తర్వాత మ్యాచ్ గురించి ఇప్పుడే ఆలోచించడం లేదు. మొహ్మద్ షమీ వచ్చిన అవకాశాలను రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. షమీ లాంటి క్లాస్ బౌలర్‌కు ధర్మశాల వంటి పిచ్ అనుకూలంగా ఉంటుందని నిరూపించాడు. ఓ దశలో న్యూజిలాండ్ 300లకు పైగా స్కోరు చేస్తుందని అనుకున్నా. షమీ సహా ఇతర బౌలర్లు ప్రత్యర్థిని కట్టడి చేశారు. అందరూ బాగా బౌలింగ్ చేశారు ఈ విజయం బౌలర్లదే' అని అన్నాడు. నేను నా బ్యాటింగ్‌ను ఎప్పుడూ ఆస్వాదిస్తా. వేర్వేరు వ్యక్తిత్వాలు గల నేను, గిల్ మాట్లాడనుకుంటూ ముందుకు వెళ్లాం. చివరకు విజయం సాధించడం ఆనందంగా ఉంది. విరాట్ కోహ్లీ గురించి పెద్దగా చెప్పడానికి ఏమీ లేదు. గత కొన్నేళ్లుగా తన ఆటతో జట్టుకు అండగా నిలుస్తున్నాడు. వికెట్స్ కోల్పోయినప్పుడు కోహ్లీ, జడేజాల భాగస్వామ్యం విజయానికి దగ్గర చేసింది. ఫీల్డింగ్‌లో కొన్ని తప్పిదాలు చోటు చేసుకున్నాయి. కొన్నిసార్లు అలా జరుగుతుంటుంది. అన్నింటి నుంచి నేర్చుకుని ముందుకు సాగుతాం. విభిన్న ప్రాంతాల్లో మ్యాచ్‌లు ఆడడాన్ని మేం ఆస్వాదిస్తున్నామని రోహిత్ శర్మ చెప్పాడు.

# వన్డే వరల్డ్ కప్‌లో మరో సంచలన విజయం..

## పాక్‌ని చిత్తు చేసిన ఆఫ్ఘనిస్తాన్

వన్డే వరల్డ్ కప్‌లో మరో సంచలన విజయం నమోదైంది. చెన్నైలోని చెపాక్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో పాకిస్తాన్ పై అఫ్ఘాన్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధిచింది. 283 పరుగుల లక్ష్యాన్ని ఆఫ్ఘన్ 49 ఓవర్లలో సునాయాసంగా చేధించింది. కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి టార్గెట్ చేజ్ చేసింది. అఫ్ఘాన్ బ్యాటింగ్ లో ఓపెనర్లు ఇబ్రహీం 87, గుర్బాజ్ 65 పరుగులతో అదరగొట్టారు. ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన రెహమత్ 77 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. హష్మతుల్లా కూడా 48 పరుగులు చేశాడు. అఫ్ఘనిస్తాన్ బ్యాట్స్ మెన్లను అడ్డుకట్ట వేసేందుకు పాక్ బౌలర్ల వల్ల కాలేదు. ఇప్పటికే వరల్డ్ కప్ లో ఇంగ్లండ్ పై ఓ సంచలన విజయం నమోదు చేసిన ఆఫ్ఘాన్.. పాకిస్తాన్ పై గెలిచి మరో విజయాన్ని అందుకుంది. ముందుగా టాస్ గెలిచిన పాకిస్తాన్ బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 282 పరుగులు చేసింది. పాకిస్తాన్ బ్యాటింగ్ లో షఫీక్ 58, కెప్టెన్ బాబర్ అజం 74, షాదాబ్ ఖాన్ 40, ఇఫ్తికర్ అహ్మద్ 40 పరుగులు చేశారు. ఇక ఆఫ్ఘాన్ బౌలింగ్ లో నవీన్ హుల్ హక్ 2, నూర్ అహ్మద్ 3 వికెట్లు తీశారు. నబీ, అజ్మతుల్లా తలో వికెట్ సాధించారు. తర్వాత బ్యాటింగ్ దిగిన ఆఫ్ఘన్ 49 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి విజయలక్ష్యాన్ని అందుకుంది. 283 పరుగుల ఛేజింగ్ లో ఆఫ్ఘన్ టాపార్డర్ అదరగొట్టింది. ఓపెనర్లు రహ్మనుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జాద్రాన్ తొలి వికెట్ కు 130 పరుగులు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత రహ్మత్ షా, కెప్టెన్ హష్మతుల్లా షాహిది మ్యాచ్ ను ముగించేశారు. రహ్మనుల్లా గుర్బాజ్ 53 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్ తో 65 పరుగులు చేయగా, మరో ఓపెనర్ ఇబ్రహీం జాద్రాన్ 113 బంతుల్లో 87 పరుగులు సాధించాడు. రహ్మత్ షా 84 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 77 పరుగులు చేయగా, షాహిది 45 బంతుల్లో 48 పరుగులు చేశాడు. పాక్ బౌలర్లలో షహీన్ అఫ్రిది 1, హసన్ అలీ 1 వికెట్ తీశారు.

# వరల్డ్ కప్ సెమీ ఫైనల్ రేసులో అఫ్గనిస్తాన్!

## పాకిస్తాన్‌పై విజయంతో అఫ్ఘానిస్థాన్ కు చాన్స్

వన్డే ప్రపంచకప్‌లో అఫ్గనిస్తాన్ అదరగొడుతోంది. పసికూన, క్రికెట్ బేబీస్ అన్న ట్యాగ్‌లను తుడిచేసుకుంటూ బలమైన జట్లపై ఘనమైన విజయాలు సాధిస్తోంది. ఇప్పటికే ఇంగ్లండ్‌ను ఓడించిన అఫ్గాన్ సోమవారం జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్‌కు పెద్ద షాక్ వచ్చింది. సోమవారం చెన్నైలోని ఎమ్ ఏ చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో అఫ్గన్ 8 వికెట్ల తేడాతో పాక్‌పై ఘన విజయం సాధించింది. వన్డే క్రికెట్ చరిత్రలో పాకిస్తాన్‌పై విజయం సాధించడం అఫ్గానిస్థాన్ కు ఇదే తొలిసారి. కాగా ఇదే ప్రదర్శనను కొనసాగిస్తే అఫ్గానిస్థాన్ సెమీఫైనల్‌కు చేరే అవకాశం ఉందంటున్నారు క్రికెట్ నిపుణులు. ఈ ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడింది. ఇందులో రెండింటిలో గెలిచి మూడు మ్యాచుల్లో ఓడిపోయింది. ప్రస్తుతం ఆఫ్ఘనిస్థాన్ 4 పాయింట్లతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియా, పాకిస్థాన్ జట్లు కూడా చెరో 4 పాయింట్లతో నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్ జట్టు తదుపరి నాలుగు మ్యాచ్‌లు వరుసగా శ్రీలంక, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో ఆడాల్సి ఉంది. అఫ్గానిస్థాన్ మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తే 12 పాయింట్లు ఖాతాలో వస్తాయి. ఆ 12 పాయింట్లతో ఆఫ్ఘన్ జట్టు సెమీఫైనల్‌కు చేరుకోవచ్చు. అయితే ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలను ఓడించడం అఫ్టన్ కు కష్టమే. అయితే ఇంగ్లండ్, పాకిస్తాన్‌లకు షాకిచ్చినట్లే మరొకసారి సంచలనం సృష్టించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇక ఇప్పటి ప్రదర్శనను కొనసాగిస్తే శ్రీలంక, నెదర్లాండ్స్ జట్లను ఓడించడం అఫ్గన్ జట్టుకు పెద్ద కష్టమేమీ కాదు. మరోవైపు ఆస్ట్రేలియా మరో 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందులో కనీసం 4 మ్యాచ్‌లు గెలిస్తే కమిన్స్ టీమ్ సెమీఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంటుంది. ఇక పాకిస్తాన్ విషయానికొస్తే.. పాకిస్థాన్ జట్టు ఖాతాలోనూ 4 పాయింట్లు ఉన్నాయి. ఇంకా 4 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com